


epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 19 సంచిక : 124 | 25-07-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | published from Nalgonda, circulated throughout Telanagana state | పేజీలు : 12 వెల: రూ. 1.00

# నీట్ లీకేజీ రచ్చ.. ప్రధాని మోదీ హామీని తిరస్కరించిన 'సీజేపీ'!

●నీట్ అక్రమాలపై ప్రధాని మోదీ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ప్రకటన
●పధాని నిర్ణయాన్ని తోసిపుచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ
●విద్యామంత్రి రాజీనామా, తటస్థ వేదికపై చర్చలకే పట్టు
●నేడు దేశవ్యాప్త నిరసనలకు సీజేపీ పిలుపు

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం రోజురోజుకూ మరింత తీవ్రరూపం దాలుస్తోంది. పరీక్షల వ్యవస్థపై చెదిరి పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు, – మిగతా2లో



## విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపణ

●విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..
●గాయపడిన విద్యార్థిని చూపిస్తూ రాహుల్ గాంధీ ఆరోపణలు
●గాయపడిన విద్యార్థులను పరామర్శించిన రాహుల్
●సాహిల్ కంటికి తీవ్ర గాయమైందని వెల్లడి
●చూపుపై వైద్యులు సందేహం వ్యక్తం చేశారన్న నేత
●శాంతియుత నిరసనపై దమనకాండ అని విమర్శ
●ఎల్లెట్ వాడలేదని ఢిల్లీ పోలీసుల ఖండన

నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై ఆందోళన చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై భద్రతా బలగాలు పెల్లెట్ గన్స్ ఉపయోగించాయని, దీంతో కొందరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. 19 –మిగతా2లో..



# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి: కేటీఆర్

●నీట్ వ్యవహారంపై బీఆర్ఎస్ భారీ ధర్నా
●జన్మదిన వేడుకలు రద్దు చేసుకొని పాల్గొన్న కేటీఆర్
●ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
●విద్యార్థులపై పోలీసు చర్యల ఖండించిన నేత
●'ఇది భయపడే జనరేషన్ కాదు' అని వ్యాఖ్య
●విద్యార్థులకు అండగా ఉంటామని హామీ



నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌లో నిరసన చేపట్టింది. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు హాజర య్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి ఈ ధర్నాలో – మిగతా2లో

## పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

●మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా రంటూ జోరుగా ప్రచారం
●ఆ ప్రచారంలో నిజం లేదన్న మల్లారెడ్డి
●కేటీఆర్ ను సీఎంగా చూడు టమే తన లక్ష్యమని వెల్లడి 2



## కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. కీలక ఆదేశాలు జారీ

●కోర్టు విచారణలను విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
●అనుమతి లేకుండా వీడియోలను అప్‌లోడ్ చేయడంపై నిషేధం
●కోర్టులు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అన్న జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి



కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు కార్యకలాపాల వీడియోలను – మిగతా2లో

## తిరుమల వెళ్తున్నారా?.. ఈ రూల్ పాటించకపోతే కేసుతో పాటు జరిమానా!

●తిరుమలలో శబ్ద కాలుష్య నియంత్రణకు 'నో హారన్' జోన్
●నిబంధనల అమలుపై టీటీడీ, పోలీసుల ప్రత్యేక దృష్టి
●గడిచిన 6 నెలల్లో 42 వాహనాలపై కేసులు, జరిమానాలు
●2000కు పైగా సీసీ కెమెరాలతో వాహనాలపై నిరంతర నిఘా
●భక్తులు, వాహనదారులు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి



తిరుమల పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరిరక్షించేందుకు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు టీటీడీ, పోలీసులు సంయుక్తంగా 'నో హారన్ జోన్' నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. కొండపై అనవసరంగా హారన్లు, సైరన్లు మోగించడాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, భారీ జరిమానాలు విధిస్తున్నారు.గడిచిన ఆరు నెలల – మిగతా2లో

-నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
-నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం
-ప్రధాన్ రాజీనామాపై శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరిన కేంద్రం
-మంత్రి రాజీనామా చేస్తేనే ఆందోళన విరమిస్తామని విద్యార్థుల స్పష్టీకరణ

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉద్ధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం – మిగతా2లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో? స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం.. 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?


●పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం
●దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు
●నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు – మిగతా2లో



## బ్యాంకులు, ఇన్సూరెన్స్ కేవైసీ కష్టాలకు చెక్.. ఆగస్టు నుంచి సరికొత్త సీకేవైసీ

●ఆగస్టు నుంచి సెంట్రల్ కేవైసీ (సీకేవైసీ) 2.0 విధానం అమలు
●తొలి దశలో బ్యాంకులు, బీమా సంస్థలకు వర్తింపు
●ఖాతా తెరవాలంటే పదేపదే పత్రాలు సమర్పించాల్సిన పనిలేదు
●ఓటీపీ సమ్మతితోనే సంస్థలు వివరాలు పొందేలా రూపకల్పన
●ఆర్థిక మోసాలను తగ్గించి, సేవలను విస్తరించడమే ప్రధాన లక్ష్యం




2



2

●ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియకు వేగంగా అడుగులు
●ఆగస్టు మూడో వారంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే అవకాశం
●డిసెంబరు 9న విలీనంపై తుది ప్రకటన చేసేందుకు ప్రభుత్వ కసరత్తు
●విలీన విధివిధానాల్లో ఎన్నికల్లో గెలిచిన సంఘానికి భాగస్వామ్యం
●పెండ్రల్ సమ్మె హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వ చర్యలు

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. నెరవేరనున్న ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి: కేటీఆర్

-మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న నీట్ పేపర్ లీక్‌కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం లేదని, తమకు జరిగిన అన్యాయంపై న్యాయం మాత్రమే కోరుతున్నారని అన్నారు. యువత శక్తిని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కేటీఆర్ హెచ్చరించారు. "ఇది భయపడే జనరేషన్ కాదు.. పాలకులను భయపెట్టే జనరేషన్" అని వ్యాఖ్యానించారు. యువతతో ఘర్షణ పడిన నేపాల్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు కూలిపోయిన పరిస్థితిని కేంద్రం గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన చరిత్ర తమదేనని, ఇప్పుడు కూడా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తాము ధర్నా చేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు యూత్ కాంగ్రెస్‌ను పంపడం ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ రచ్చ.. ప్రధాని మోదీ హామీని తిరస్కరించిన 'సీజేపీ'!

-మొదటి పేజీ తరువాయి

చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. అయితే, ప్రధాని హామీలను కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఖండించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, ప్రభుత్వం నిర్వహించే అధికారిక ప్రదేశాల్లో కాకుండా జంతర్ మంతర్ లేదా ఏదైనా తటస్థ ప్రాంతంలోనే చర్చలు జరగాలని సీజేపీ కఠిన కండిషన్లు పెట్టింది. ఈ క్రమంలోనే ఈరోజు దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఒకవేళ ఆందోళనల్లో హింస చెలరేగితే బాధ్యులైన వారి పాస్‌పోర్టులను రద్దు చేయడం సహా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు, విద్యార్థులు లేవనెత్తుతున్న ఆరోపణల నిజాయతీని ప్రశ్నిస్తూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. ఇక ఈ సున్నితమైన అంశంపై సల్మాన్ ఖాన్, అలియా భట్, దిల్జీత్ దొసాంజ్, కమల్ హాసన్, ఆర్ మాధవన్, విజయ్ సేతుపతి వంటి అంతర్జాతీయ, జాతీయ స్థాయి సినీ తారలు స్పందించారు.

# విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపణ

-మొదటి పేజీ తరువాయి

ఏళ్ల విద్యార్థి ఒకరి కంటికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ తెలిపిన వివరాల ప్రకారం.. సాహిల్ అనే 19 ఏళ్ల విద్యార్థి జాతీయ జెండా పట్టుకుని శాంతియుతంగా నిరసనలో పాల్గొన్నాడు. అతనికి పెల్లెట్ తగిలి ఒక కన్ను తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం అతనికి చూపు తిరిగి వస్తుందా లేదా అన్న విషయంపై వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉందని రాహుల్ తెలిపారు. విద్యార్థులు న్యాయం కోరితే వారిపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం తీవ్ర ఆందోళనకరమని విమర్శించారు. జులై 20న జరిగిన సీజేపీ 'సంసద్ చలో' నిరసన సందర్భంగా పలువురు విద్యార్థులకు పెల్లెట్ గాయాలు అయ్యాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడిన వారి వాంగ్మూలాలు, వైద్య రికార్డులను ఉటంకిస్తూ ఈ ఆరోపణలు వెలువడ్డాయి. అయితే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు, అధికారిక ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఇప్పటికే ఖండించాయి. పెల్లెట్ గన్స్ అంటే ఏంటి? చిన్న లోహపు గుండ్లు (పెల్లెట్లు) లేదా రబ్బర్ పెల్లెట్లను అధిక వేగంతో పేల్చే ఆయుధాలే పెల్లెట్ గన్స్. గుంపులను చెదరగొట్టడం, అల్లర్లను అదుపు చేయడం వంటి పరిస్థితుల్లో వీటిని 'తక్కువ ప్రాణాంతక' ఆయుధాలుగా భద్రతా బలగాలు ఉపయోగిస్తాయి. అయితే ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావు. పెల్లెట్లు కళ్లకు, ముఖానికి లేదా శరీరంలోని కీలక భాగాలకు తగిలితే శాశ్వత అంధత్వం, తీవ్రమైన గాయాలు, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. అందుకే పెల్లెట్ గన్స్ వినియోగంపై తరచూ వివాదాలు, మానవ హక్కుల సంస్థల నుంచి విమర్శలు వ్యక్తమవుతుంటాయి.

# పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

-మొదటి పేజీ తరువాయి

రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా తన పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి చెక్ పెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఆయన, తాను బీఆర్ఎస్‌ను వీడి వేరే పార్టీలోకి వెళు న్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ప్రచారమేనని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నాననే రూమర్లను నిజమని నమ్మి ఒక అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తనను ఎంతగానో కలచివేసిందని మల్లారెడ్డి తెలిపారు. త్వరలోనే ఆ అభిమానిని నేరుగా కలిసి మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ... కేటీఆర్ 125 ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన ప్రధాన లక్ష్యమని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం.. 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?

-మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

# తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. నెరవేరనున్న ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం

-మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న చిరకాల వాంఛను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ప్రణాళిక ప్రకారం అన్నీ జరిగితే, తెలంగాణ ఆవిర్భావ ప్రకటన వెలువడిన డిసెంబరు 9వ తేదీన విలీనంపై తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈలోగా విలీన ప్రక్రియకు సంబంధించిన పూర్తి విధివిధానాలను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.దవిలీన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ముందుగా ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నోడల్ అధికారిగా నియమించింది. ఆగస్టు మూడో వారంలో ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు న్నాయి. ఎన్నికల్లో గెలిచిన సంఘాన్ని విలీన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ హామీతో కార్మిక సంఘాలు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, డిపోల వారీగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు వంటి 32 డిమాండ్లను యాజమాన్యం ముందుంచారు. అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు చాలా డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చింది. ఇప్పుడు అత్యంత కీలకమైన విలీనం, ఎన్నికల ప్రక్రియలపై దృష్టి సారించింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం, మొదట ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, గెలిచిన సంఘం అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత విలీనానికి సంబంధించిన ఆర్థిక, పరిపాలన, న్యాయపరమైన అంశాలపై తుది విధివిధానాలను ఖరారు చేస్తారు. డిసెంబరు 9న విలీనంపై అధికారిక ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీ ఉద్యోగుల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టమవుతోంది.

# కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. కీలక ఆదేశాలు జారీ

-మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని సీసాలో నుంచి బయటకు వచ్చిన భూతంతో పోల్చిన ధర్మాసనం, సంబంధిత కోర్టుల ముందస్తు అనుమతి లేకుండా వాటిని పోస్ట్ చేయడం, ఎడిట్ చేయడం లేదా రీ-పోస్ట్ చేయడంపై మధ్యంతర స్టే విధిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపింది. సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ లేదా ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ ముందస్తు అనుమతి లేకుండా విచారణల వీడియోలను ఎక్స్‌ట్రాక్ట్ చేయడం, మార్పులు చేయడం, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం లేదా వాటి ద్వారా ఆదాయం పొందడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేసింది. అయితే ఈ ఉత్తర్వులు సాధారణ వార్తా కవరేజ్ లేదా జర్నలిజం రిపోర్టింగ్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపవని, ఇవి భావవ్యక్తీకరణ స్వేచ్ఛను అడ్డుకునే ఉత్తర్వులు కాదని ధర్మాసనం తెలిపింది. విచారణ క్లిప్‌లు వైరల్ కావడంపై వివరణ ఇవ్వాలని మెటా, ఎక్స్ సహా పలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి మాట్లాడుతూ... కోర్టులు 24 గంటల ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అని స్పష్టం చేశారు. వర్చువల్ లింక్‌లు దుర్వినియోగం కాకుండా పరిమిత యాక్సెస్ మాత్రమే ఉండాలని అభిప్రాయపడ్డారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ... ఏఐ టూల్స్ ఉపయోగించి న్యాయమూర్తులు లేదా లాయర్ల మాటలను మార్చి మార్ఫింగ్ చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# తిరుమల వెళ్తున్నారా?.. ఈ రూల్ పాటించకపోతే కేసుతో పాటు జరిమానా!

-మొదటి పేజీ తరువాయి

కాలంలోనే శబ్ద కాలుష్యానికి కారణమైన 42 వాహనాలపై మోటారు వాహన చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ.64,475 జరిమానా వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. తిరుమలలోని జీఎన్‌సీ టోల్‌గేట్ నుంచి రెండు ఘాట్ రోడ్లతో సహా కొండపై అన్ని ప్రాంతాల్లో ఈ నిబంధన వర్తిస్తుంది. ఎప్పటి నుంచో ఈ రూల్ అమల్లో ఉన్నప్పటికీ, చాలామంది వాహనదారులు దీన్ని పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీవ్రతరం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడి, భక్తులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే ఈ నిబంధన ముఖ్యోద్దేశమని అధికారులు చెబుతున్నారు. కొండపైకి సొంత వాహనాల్లో వచ్చే భక్తులు, ట్యాక్సీ డ్రైవర్లు ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, వీవీఐపీ ప్రోటోకాల్ వాహనాలు మాత్రమే సైరన్ ఉపయోగించుకునేందుకు పరిమితమైన వెసులుబాటు కల్పించారు. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో 2000కు పైగా సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతోంది. నిబంధనలను అతిక్రమిస్తే కెమెరాల ద్వారా గుర్తించి చలాన్లు పంపడం ఖాయమని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆలయాలు, ప్రశాంత ప్రదేశాల్లో పగటిపూట 50 డెసిబుల్స్, రాత్రిపూట 40 డెసిబుల్స్ మించి శబ్దాలు ఉండరాదనే నిబంధన ఉందని, దీనికి అనుగుణంగానే తిరుమలలో 'నో హారన్ జోన్' అమలు చేస్తున్నామని తెలిపారు. భక్తులు సహకరించి, తిరుమల ప్రశాంతతను కాపాడాలని కోరారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం

-మొదటి పేజీ తరువాయి

లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశుతోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

# బ్యాంకులు, ఇన్సూరెన్స్ కేవైసీ కష్టాలకు చెక్.. ఆగస్టు నుంచి సరికొత్త సీకేవైసీ

-మొదటి పేజీ తరువాయి

దేశంలో ఆర్థిక సేవలను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక ముందడుగు వేసింది. బ్యాంకులు, బీమా, మ్యూచువల్ ఫండ్స్ వంటి సేవలు పొందేందుకు వినియోగదారులు పదేపదే తమ గుర్తింపు పత్రాలు (కేవైసీ) సమర్పించాల్సిన అవసరం లేకుండా చేసే "సెంట్రల్ నో-యువర్-కస్టమర్ 2.0" (సీకేవైసీ 2.0) విధానాన్ని వచ్చే నెల, అనగా 2026 ఆగస్టు నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఈ మేరకు రాయిటర్స్ ఒక కథనంలో వెల్లడించింది. తొలి దశలో బ్యాంకులు, బీమా కంపెనీలకు ఈ విధానం అందుబాటులోకి రానుండగా, ఈ ఏడాది చివరి నాటికి మ్యూచువల్ ఫండ్స్, బ్రోకరేజీ సంస్థలు కూడా ఇందులో చేరనున్నాయి. ఎలా పనిచేస్తుంది? ఈ కొత్త విధానం ప్రకారం, వినియోగదారులు ఒకసారి తమ కేవైసీ వివరాలను సెంట్రల్ రిజిస్ట్రీలో నమోదు చేస్తే సరిపోతుంది. ఆ తర్వాత ఏదైనా కొత్త బ్యాంకు ఖాతా తెరవాలన్నా, బీమా పాలసీ తీసుకోవాలన్నా లేదా ఇతర ఆర్థిక సేవలు పొందాలన్నా మళ్లీ డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన పనిలేదు. సంబంధిత ఆర్థిక సంస్థకు కేవలం ఓటీపీ (న్యూ) ద్వారా సమ్మతి (జశీఅంవత్) తెలియజేస్తే చాలు. ఆ సంస్థ నేరుగా సెంట్రల్ రిజిస్ట్రీ నుంచి ధ్రువీకరించిన కస్టమర్ డేటాను పొందుతుంది. సింగపూర్, యూరప్‌లోని కొన్ని దేశాల్లో ఇప్పటికే ఇలాంటి వ్యవస్థలు విజయవంతంగా అమలవుతున్నాయి. పాత వ్యవస్థ కంటే మెరుగ్గా.. ప్రస్తుతం ఉన్న సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీలో దాదాపు 120 కోట్ల రికార్డులు ఉన్నప్పటికీ, డేటా నాణ్యత సమస్యలు (ఒకే వ్యక్తి పేరు మీద పలు రికార్డులు, వివరాలు అసంపూర్ణంగా ఉండటం) కారణంగా దాని వినియోగం పరిమితంగానే ఉంది. ఈ సమస్యలను అధిగమిం చేందుకు సీకేవైసీ 2.0లో పలు మెరుగైన ఫీచర్లను చేర్చారు. ప్రతి రికార్డుకు ఒక 'కాన్ఫిడెన్స్/యాక్యురసీ స్కోర్' జతచేస్తారు. దీనివల్ల ఆ డేటా ఎంతవరకు నమ్మదగినదో సంస్థలు అంచనా వేయగలవని ఈ వ్యవస్థను నిర్మిస్తున్న ప్రొటీన్ ఈగవ్ టెక్నాలజీస్ తెలిపింది. లక్ష్యాలు, ప్రయోజనాలు దాదాపు 89 శాతం వయోజనులకు బ్యాంకు ఖాతాలు అందుబాటులోకి తెచ్చి ప్రాథమిక ఆర్థిక సేవల్లో విజయం సాధించిన భారత్, ఇప్పుడు తదుపరి దశపై దృష్టి సారించింది. ఈ కొత్త విధానం ద్వారా ఆర్థిక మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని, అదే సమయంలో మ్యూచువల్ ఫండ్స్, బీమా, పెన్షన్ పథకాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. తమకున్న 50 కోట్ల మంది కస్టమర్ల బేస్‌తో పెట్టుబడిదారుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ఈ విధానం దోహదపడుతుందని దేశంలోనే అతిపెద్ద అసెట్ మేనేజర్ అయిన ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ ఆశాభావం వ్యక్తం చేసింది. జూలై చివరి నాటికి లేదా ఆగస్టు ఆరంభంలో బీమా రంగంలో ఇది అమల్లోకి వస్తుందని, దీని ద్వారా సమాచారం దాదాపు తక్షణమే అప్‌డేట్ అవుతుందని పాలసీబజార్ పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI), ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ (IRDAI) సంయుక్తంగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్నాయి. ఈ సంస్కరణ వినియోగదారులకు సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా మార్చడంలో కీలక పాత్ర పోషించనుంది

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు





-ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్షరకలం / ఖమ్మం ఉమ్మడి బ్యూరో

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి రాజీ లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో నిర్వహించిన రోడ్డు భద్రతా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రతి రోజూ ఒకరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళనకరమని, గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వేగ నియంత్రణకు కేవలం స్పీడ్ బ్రేకర్లే కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో 'జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్' వంటి ప్రత్యామ్నాయ చర్యలు పరిశీలించాలి. ? బెంగళూరు మోడల్ శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని అధ్యయనం చేసి పట్టణాల్లో అమలు చేయాలి. జాతీయ రహదారుల పక్కన హోటళ్లు, ధాబాల వద్ద ట్రక్కుల పార్కింగ్ నివారించేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు, జాతీయ రహదారులపై అక్రమ ఆక్రమణలు, అనుమతి లేని ప్రవేశ మార్గాలను తొలగించాలి. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలి. ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో వీధి వ్యాపారాలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతూ 'రెడ్‌జోన్'లను గుర్తించి నివేదిక ఇవ్వాలి.?గోల్డెన్ అవర్ ఆ క్యాష్‌లెస్ వైద్యం: ప్రమాదంలో గాయపడిన వారికి తొలి గంట ('గోల్డెన్ అవర్') లోనే చికిత్స అందించేలా, రూ. 1.50 లక్షల ఉచిత (క్యాష్‌లెస్) అత్యవసర వైద్య చికిత్స పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రతపై పోలీస్, ఎన్ హెచ్, ఆర్ అండ్ బి అధికారులతో సంయుక్త సమీక్షా సమావేశం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# విదేశాల్లోని భారతీయుల రక్షణకు కేంద్రం ఎలాంటి చర్యలు చేపడుతోంది..?

-గత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయులపై దాడులు, నిర్బంధాలు పెరిగాయా..?

-లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

-ఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :

విదేశాల్లో సంక్షోభాలు, యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు భారతీయ పౌరులను సురక్షితంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు, కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం ఘటనలు గత మూడేళ్లలో పెరిగాయా? దేశాల వారీగా అటువంటి ఘటనల వివరాలు ఏమిటి? రాయబార కార్యాలయాలు అందించిన సహాయం ఎంత? సంఘర్షణ ప్రాంతాల నుంచి భారతీయులను సకాలంలో తరలించేందుకు తీసుకున్న దౌత్యపరమైన, అత్యవసర చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు కేంద్రం సభలో వివరాలు వెల్లడించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

-భారత రాయభార కార్యాలయాల ద్వారా సత్వర చర్యలు

విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు లేదా కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం వంటి ఘటనలు ఎదురైనప్పుడు ఆయా దేశాల భారతీయ రాయబార కార్యాలయాలు వెంటనే స్పందిస్తున్నాయని కేంద్రం తెలిపింది. సంబంధిత దేశాల అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందించడంతో పాటు, దర్యాప్తు వేగవంతం చేసి దోషులకు చట్టపరమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ సమస్యలను దౌత్యపరమైన చర్చలు మరియు అధికారిక వేదికల ద్వారా ఆయా దేశాల ప్రభుత్వాల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.



-విదేశాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు..

తక్షణమే స్పందించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ర్యాపిడ్ రెస్పాన్స్ సెల్' పనిచేస్తోందని, ఇది అన్ని రక్షణ విభాగాలు, సేవలు మరియు మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటుందని తెలిపింది. డిజిటల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సొల్యూషన్ ను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించింది.

-గత రెండేళ్లలో చేపట్టిన ఆపరేషన్ల వివరాలు

2024 లో హైటీలో 'ఆపరేషన్ ఇంద్రవతి' ద్వారా 17 మందిని, కువైట్‌లో ప్రత్యేక విమానం ద్వారా 45 మంది మృతదేహాలను తరలించారు. అలాగే 2024-25 లో సిరియా నుండి 86 మందిని, 2022-25 మధ్య కాలంలో ఇరాక్ నుండి 135 మందిని రక్షించారు. 2025లో ఇరాన్‌లో 3,597 మందిని, అలాగే ఇజ్రాయెల్‌లో 818 మందిని సురక్షితంగా రప్పించారు. 2025లో శ్రీలంకలో చేపట్టిన హెచ్ఏడీఆర్ 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా ప్రత్యేక IAF విమానాలు మరియు వాణిజ్య విమానాల ద్వారా మొత్తం 2,500 మంది భారతీయులు క్షేమంగా చేరుకున్నారు. 2025-26లో మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని సైబర్ నేర కేంద్రాల నుంచి 1,741 మంది భారతీయ పౌరులను రప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2026లో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఇరాన్ నుండి ఆర్మేనియా మీదుగా సరిహద్దు దాటి వచ్చి అందుబాటులో 2,557 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆయా వివరాలను సభ ముందుంచింది.

-తెలంగాణలో 17 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పూర్తి

దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధిపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరాలు అందజేసింది. తెలం గాణలో ఇప్పటివరకు మొత్తం 40 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదం పొందగా, వాటిలో 17 యూనిట్లు పూర్తై విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుల నిమిత్తం రూ. 7,623 లక్షలు మంజూరు కాగా, రూ. 6,053 లక్షలు వినియోగించబడ్డాయి. అలాగే వివిధ కేంద్ర పథకాల కింద మరో 13 యూనిట్లు మంజూరు కాగా అవి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# ఆర్టీసీ ప్లెజ్ "సే నో టు టుబాకో"

-టొబాకో కంట్రోల్ హీరో "మాచన" ప్రార్ధన

అక్షర కలం: నల్లగొండ

"ఆర్టీసి బస్సులను డ్రైవర్ లు ఉమ్మి తొట్టి లు గా వాడితే ఎలా.?!"దబస్సులో ప్రయాణించే వారికి విలువ లేనట్టా.. అని ఆర్టీసీ నల్గొండ ఆర్ ఎమ్ ను ప్రశ్నించారు.వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్, టొబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత మాచన రఘునందన్.. విధి నిర్వహణ లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది పొగాకు ఉత్పత్తుల ను వినియోగించడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడటమే గాక అసౌకర్యానికి గురవుతారని ,ఈ మేరకు "సే నో టు టొబాకో" నిబంధన గట్టిగా అమలు చేయాలని ఆర్టీసీ నల్గొండ ఆర్ ఎమ్ ను ఆయన కోరారు.శుక్రవారం నాడు ఆయన నల్గొండ లో మాట్లాడుతూ..ఆర్ టీ సి సిబ్బంది డ్యూటీ లో ఉండగా..పొగాకు ఉత్పత్తుల ను వినియోగించడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని రఘునందన్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ లో ఉన్న వారు తమ తమ అలవాట్లకు స్వస్తి చెప్పాలని రఘునందన్ సూచించారు.ఉద్యోగానికి దరఖాస్తు చేసేటప్పుడే "మాకు పొగాకు ఉత్పత్తుల ను వినియోగించే అలవాటు లేదు" అనే వ్రాత పూర్వక హామీ పత్రం ఇస్తేనే కొలువు అనే నిబంధన పెట్టాలని రఘునందన్ స్పష్టం చేశారు.

# ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోండి

-ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం' డిమాండ్

-డిఐఈఓ కు వినతి

అక్షరకలం నల్లగొండ

నల్గొండ జిల్లాలో ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు (అఫిలియేషన్), అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం' తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఇంటర్మీడియట్ విద్య అధికారి దసురు నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కట్టెల శివకుమార్ మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో కొన్ని యాజమాన్యాలు ఒక్క కాలేజీకి మాత్రమే పర్మిషన్ తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా 3 నుండి 4 భవనాలలో బ్రాంచీలు నడుపుతున్నారని ఆరోపించారు. కనీస మౌలిక వసతులు, ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక భద్రత) లేని భవనాల్లో కాలేజీలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-అనుమతి లేని హాస్టళ్లు... 'స్పార్క్' పేరిట దోపిడీ..

?పర్మిషన్ లేకపోయినా వేలాది మంది విద్యార్థి, విద్యార్థినులను గొర్రెల మందలా హాస్టళ్లలో ఉంచుతున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా, 'స్పార్క్ బ్యాచ్'ల పేరిట, పుస్తకాల పేరుతో వేల రూపాయల అదనపు రుసుములు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర దోపిడీకి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ? నిబంధనలు పాటించని, అనుమతి లేని కళాశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలి. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్



హాస్టళ్లు మరియు బిల్డింగులలో తక్షణమే తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం' రాష్ట్ర కార్యదర్శి బండారి శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాతంగి శ్రీకాంత్, రాష్ట్ర కోఆర్డినేటర్లు కామల్ల నరేష్, బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రదర్శన







అక్షర కలం/ కారేపల్లి:

ఢిల్లీలో విద్యార్థుల పై మోడీ ప్రభుత్వ నిర్బంధకాండ కు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల పిలుపుమేరకు సింగరేణి మండలంలో ఎస్ ఎఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా విద్యార్థులతో అంబేద్కర్ సెంటర్ నుంచి కారేపల్లి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కే నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే నాగేశ్వరావు మాట్లాడుతూ జులై 20 తారీకు భారతదేశ చరిత్రలో చీకటి రోజు అని పేర్కొన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జంతర్ మంతర్ నుండి పార్లమెంట్కు శాంతియుతంగా మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జ్, వాటర్ క్యానన్స్, డియర్ గ్యాస్, భాష్పవాయు ప్రయోగించడం మోడీ ప్రభుత్వం నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల చదువుకు భద్రత కల్పించలేని ప్రభుత్వం ఈ భారతదేశాన్ని కాపాడుతుందని చెప్పడం విడ్డూరమని పరీక్ష పేపర్లను పరిరక్షించలేని మోడీ దేశ సరిహద్దులను కాపాడటం ప్రగల్భాలు పలకడమేనని హిందూ మత రక్షణ గురించి మాట్లాడే బిజెపి నాయకత్వం నీట్ పేపర్ లీకేజీ తో నష్టపోయిన వారిలో మరణించిన వారిలో హిందువులు లేరా అని ప్రశ్నించారు. ప్రధాన కారణమైన విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుంచి తొలగించకుండా పైపై పూతలు పూసి అసలు సమస్య నుంచి పక్కదారి పట్టించడం కోసం మోడీ వ్యవహరిస్తున్నారని ఇది విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించవలసి వస్తుందని ఇలాంటి కుయుక్తులు దేశ ప్రజలు నమ్మరని విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావడం, అక్రమార్కులపై అక్రమాలపై ఎలాంటి శేషభిషలు లేకుండా వ్యవహరించాలని యతో పలికారు. మోడీ అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో 14 పేపర్ లీకేజీలు జరిగాయని విద్యారంగం పట్ల మోడీ ప్రభుత్వ డొల్లతనాన్ని చూపిస్తున్నదని అవినీతికి నిదర్శనంగా మారుతున్నదని వీటికి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యమై ఐక్య పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ బంద్, ప్రదర్శనలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్ కాకాటి పృధ్వి, ఆదర్ల నాగరాజు, భూక్య శరత్, ఎడారి నవీన్ మరియు వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ గిరిజన సంక్షేమగురుకుల విద్యాలయాలలో స్పాట్ కౌన్సిలింగ్

-ఐటీడీఏ,పీవో,బి.రాహుల్,



అక్షర కలం / భద్రాచలం

2026-27 వ విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలికలు మరియుబాలురు)5,6,7,8,9వతరగతులలో మిగిలివున్న ఖాళీలను సంబంధిత నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల ఖాళీలనుభర్తీచేయుటకు బాలురు మరియు బాలికలకు ఈ నెల27నస్పాట్.భద్రాచలంలోనిగిరిజన గురుకుల పాఠశాల (బాలికలు) లో కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి,బి.రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున,గిరిజనవిద్యార్థిని, విద్యార్థులుతమఒరిజినల్.ధృవపత్రాలను (ఎంట్రన్స్ హాల్ టికెట్,స్టడీ, కులం,ఆదాయం,పాస్ పోటో-4, ఆధార్ మరియు ఇతర సంస్థలలో ఎంపికకబడిన పత్రం) మరియు 01 జత జిరాక్స్ పత్రాలతో పైన తెలిపిన తేదీలలో (బాలికలుమరియుబాలుర కు కేటాయించిన తేదీలలో) గిరిజన గురుకులపాఠశాల(బాలికలు).భద్రాచలం నందు ఉదయం 9.30గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరై ప్రవేశం పొందగలరని ఆయన అన్నారు.ఈప్రవేశములు పొందగోరువిద్యార్థిని, విద్యార్థులకు తమ యొక్కస్వంత నియోజకవర్గంలో (అసెంబ్లీ)ఉన్న పాఠశాలకు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వబడునని,2.6నుండి9వతరగతుల వరకు ఉన్న అన్ని ఖాళీలను (backlog vacancies),ST అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేయబడునని,3.5వ తరగతి ఖాళీలను ST,OC,BC మరియుూజ వర్గాలకుచెంది నఅభ్యర్థులతో వారికి కేటాయించిన నిష్పత్తి (Ratio) ప్రకారం మాత్రమే ఖాళీలను భర్తీ చేయబడును.మరియు ూజ,దీజ,ూజ వర్గాలవారుఅందు బాటులోలేనట్లయితే, మిగిలిపోయిన సీట్లనుకేవలం STఅభ్యర్థులతో నేభర్తీచేయడంజరుగుతుందని,4. తల్లి లేదా తండ్రి లేని (Orphan/Semi Orphan) మరియు అంగవైకల్యంగల విద్యార్థుల కుమొదటి ప్రాధాన్యత ఇవ్వబడుచున్నందున కావునతమ వెంటసంబంధి తధృవీకరణ పత్రాలతోహాజరు కాగలరనిఆయన కోరుతూ ఇతర వివరములకు ఈ ఫోన్.నెంబర్లను8500136628,7893456472. సంప్రదించాలని ఆయన కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# న్యాయానికి సమయం లేదా?




న్యాయం నడవాల్సిన దారి నిశ్శబ్దమైతే...నిజం నిలవాల్సిన చోట అబద్ధం రాజ్యమేలితే...ధర్మం మాట్లాడాల్సిన గొంతు మౌనమైతే...గాయాలను చూడాల్సిన కండ్లే పక్కకు తిరిగితే...సాక్ష్యాలను చూడటానికే సమయం లేదంటే...ప్రశ్నించిన యువతనే నిందితులుగా నిలబెడితే...ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉందని... ఏ మనసు నమ్మగలదు?రాజ్యాంగం సురక్షితమని ఏ గొంతు అనగలదు? ? నిజంగా దేశం ఎటువైపు పోతోందనే ఆందోళన సమాజాన్ని వెంటాడుతోంది... ఢిల్లీలో విద్యార్థులపై పడిన లాఠీల కంటే, ప్రధాని మౌనం కంటే, విద్యాశాఖ మంత్రి బాధ్యత నుంచి తప్పించుకోవడం కంటే... దేశ సర్వోన్నత న్యాయ మూర్తి నుంచి విన్న వ్యాఖ్యే ప్రజలను ఎక్కువగా కలచివేస్తోంది. "లాఠీచార్జ్ వీడియోలు చూడటానికి మాకు సమయం లేదు. మా టైం వేస్ట్ చేయకండి, మీ టైం వేస్ట్ చేసుకోకండి" అని పిటిషనర్‌తో వాదించిన తీరు కోట్లాది మంది యువత మనసుల్లో ఒక ప్రశ్నను మిగిల్చింది. ప్రజాస్వామ్యంలో చివరి ఆశ్రయం న్యాయస్థానం. అక్కడి నుంచే నిరాశ ఎదురైతే, న్యాయం కోసం ఇంకెవరి తలుపు తట్టాలి? ఇది విద్యార్థుల వేదనను చిన్నచూపు చూటడమే అవుతుంది. నేడు దేశ రాజధాని హస్తిన అట్టుడుకుతోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు, సోనమ్ వాంగ్ చుక్ దీక్ష దేశంలో నెలకొన్ని రాజకీయ నిశ్శబ్ధాన్ని బద్దలు చేసింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పార్టీలక తీతంగా యువతకు మద్దతునిస్తోంది. అన్ని రాష్ట్రాలను ఈ నిరసన జ్వాల చుట్టుముడుతోంది. విద్యార్థులను ఇలాంటి పరిస్థితికి దిగజార్చిన కేంద్రాన్ని బోనులో నిలబెట్టాల్సిన న్యాయస్థానం అవహేళన చేసి మాట్లాడటం తీవ్ర విచారకరం. యువత వీధుల్లోకి ఎందుకెక్కింది? కళా శాలల్లో ఉండాల్సిన విద్యార్థిలోకం రోడ్లపైకి ఎందుకొచ్చింది? అన్న ప్రశ్న నేడు ప్రతి ఒక్కరిలో మెదులుతోంది. కానీ, స్పందించాల్సిన సర్కార్ ససేమిరా అంటోంది. పైగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసు యంత్రాం గం విచక్షణారహితంగా లాఠీలు ఝుళిపించింది. టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లతో అమానుషంగా ప్రవర్తించింది. విద్యార్థులపై జరిగిన ఈ దౌర్జన్యం అధికార అహంకారానికి, అసహనానికి నిదర్శనంగా నిలిచింది. దెబ్బలు తగిలిన వారిని చూసి దేశమే కన్నీరు పెట్టుకుంటే, సాక్ష్యాలు చూడటానికే సమయం లేదని న్యాయమూర్తి అనడం గుండెను ఎంతగా గాయపరుస్తుంది? అదే సమయంలో ఢిల్లీ హైకోర్టు మాత్రం ఆ ఘటనలకు సంబంధించిన వీడియోలను భద్రపరచాలని ఆదేశించడం ఓ ఉపశమనం. ఒకవైపు నిర్లిప్తత కనిపిస్తే, మరోవైపు నిజాన్ని వెలికితీయాలనే ప్రయత్నం న్యాయ వ్యవస్థలోనే భిన్నమైన స్పందనలను చూపుతోంది. అసలు ఈ 'కాక్రోచ్' పార్టీకి ఆజ్యం పోసిందే సీజేఐ మాటలేనన్నది తెలిసిందే. మూడు నెలల క్రితం సుప్రీం కోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా ?"ఉపాధి దొరకక, వృత్తిలో స్థానం లేక కొందరు యువకులు బొద్దింకల్లా తిరుగుతున్నారు. వారు సోషల్ మీడియా, ఆర్‌టీఐ యాక్టివి స్టులుగా మారి వ్యవస్థపై దాడులు చేస్తూ 'పారాసైట్స్' (పరాన్నజీవులు)గా మారుతున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ మాటలు నిరుద్యోగ యువత, విద్యార్థుల మనోభావాలను దెబ్బతీశాయి. ఆ అవమానాలు, అవహేళనల మధ్య పురుడు పోసుకున్నదే కాక్రోచ్ జనతా పార్టీ. ఇక్కడ అసలు సమస్య పేపర్ లీక్ ఒక్కటే కాదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి సిద్ధమ వుతున్న యువతకు పరీక్షలే నమ్మదగినవి కాకపోతే వారి భవిష్యత్తు ఎక్కడ? పేపర్ లీకేజీ అంటే ప్రశ్నపత్రం మాత్రమే బయటకు రావడం కాదు, అది రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలనే దోచుకోవడం, నిజాయితీగా చదివిన విద్యార్థికి ద్రోహం. దాన్ని గుర్తించాల్సిన న్యాయమూర్తి విద్యార్థి యువతపై నిర్లక్ష్యంగా మాట్లాడితే భవిష్యత్తు తరానికి ఏం సందేశం వెళ్తుంది? స్వతంత్ర రాజ్యాంగ సంస్థ అయిన న్యాయస్థానం పాలకుల కనుసన్నల్లో నడిస్తే అది 'కంచె చేను మేసిన' చందమే అవుతుంది. రాజ్యాంగాన్ని కాపాడటమే కాదు, దాని మౌలిక సూత్రాలను ప్రజా ప్రయోజనాల కోసం అమలు చేసేందుకు కూడా న్యాయస్థానం కట్టుబడి ఉండాలి. న్యాయం జరిగిందనే భావన ప్రజల్లో కలగడం కూడా న్యాయవ్యవస్థ బాధ్యతలో భాగమే. అందుకే న్యాయస్థానాల నుంచి వచ్చే ప్రతి మాటకు విలువ ఉంటుంది. అలాంటి సమయంలో ప్రజల వేదనను తేలికగా తీసుకున్నట్టు అనిపించే వ్యాఖ్యలు సహజంగానే తీవ్ర చర్చకు దారితీస్తాయి. న్యాయంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా ప్రతి రాజ్యాంగ సంస్థ మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. న్యాయం మౌనంగా ఉంటే అన్యాయం మాట్లాడుతుంది. కానీ చరిత్ర మాత్రం చివరికి న్యాయం పక్షాన నిలిచిన వారినే గుర్తుంచుకుంటుంది.

# ఇల్లందులో దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా కే.టి.ఆర్ పుట్టినరోజు వేడుకలు

-పట్టణంలో బైక్ ర్యాలీ ఆస్పత్రి లోని రోగులకుబ్రెడ్డు పండ్లు పంపిణీ.

-భారీ కేక్ కటింగ్.

అక్షర కలం భద్రాద్రి జిల్లా ప్రతినిధి :-

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాబయ్యోవ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రసమితి వ్యవస్థాపక సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయమే పట్టణంలో కేటీఆర్ లాంగ్ లివ్ అంటూ నినాదాలతో ప్లకార్డ్స్ పట్టుకొని తెలంగాణా తల్లి



చౌరస్తా నుండి మహబూబాబాద్ శివర్చాలాసహిత ఆంజనేయ స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కేటీఆర్ అయిరారోగ్యాలతో నూరేళు వర్ధిల్లాలని దేవాలయంలో పూజలు నిర్వహించారు. తరువాత ర్యాలీగా వచ్చి తెలంగాణాతల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. గవెర్నమెంట్



హాస్పిట్లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లను పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ, ఇల్లందు మండలం, గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి ముఖ్య నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఈ నెల 26న ప్రముఖ రచయిత వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా, బాలసాహితీవేత్తగా, రచయితగా వురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్స హిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని, బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను పోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా వురిమళ్ల పద్మజ, వురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధిప్రతిష్టులైన సాహితీ వేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యా



యురాలిగా, ఇటు సాహితీవేత్తగా వురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

-బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్

అక్షర కలం సిద్దిపేట జూలై 24:

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును అణచివేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఈ నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లింగం పల్లి యాదగిరి, పార్లమెంట్ ఇంచార్జ్ పంగ బాబు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్



మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబు దారీతనం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనుల నరేష్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల రవీందర్ జిల్లా కోశాధికారి మైల తిరుపతి సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు కొండపలకల సంపత్ గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కొమ్ము చంద్రం, దుబ్బాక అసెంబ్లీ అధ్యక్షుడు సుద్దాల రాజు రజక, గజ్వేల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బయ్యారం శ్రీకాంత్, పరమేష్ తూప్రాన్ టౌన్ ప్రెసిడెంట్ పర్స సాయికుమార్, నర్సింలుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడి రైతుకు రక్ష నీటి సంరక్షణ గ్రామాలకు భవిష్యత్

అక్షర కలం సిద్దిపేట జూలై 24:

వాతావరణ మార్పులు అనిశ్చిత వర్షాపాతం, భూగర్భ జలాల క్షీణత వంటి సవాలను ఎదుర్కొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర కార్యాచరణ అవసరమని ఎంపీడీవో లక్ష్మప్ప పేర్కొన్నారు. నంగునూర్ మండలం లో ని పాలమాకుల గ్రామ సర్పంచ్ ఓజాల్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభ లు పంటల వైవిధ్యానికి నీటి సంరక్షణ వర్షాకాల సన్నద్ధంపై ప్రజల్లో చైతన్యం నింపాయి. రైతులు పంట వైవిధ్యాలపై ఒకే పంట కాకుండా వివిధ పంటలకు ప్రాధాన్యత గురించి వ్యవసాయ అధికారులు వివరించారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేయాలని సూచించారు ఒకే పంట పై ఆధారపడకుండా పశుగ్రాస పంటల సాగుతూ రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని సంపాదించవచ్చు అని తెలిపారు. నీటి సంరక్షణ పై జరిగిన చర్చలో వర్షపు నీటిని నిలువ చేయడం భూగర్భ జలాలను పెంపొందించడం అత్యవసరమని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు తెలిపారు. వర్షపు నీటిని సంరక్షణకు ఏర్పాటు చేయనున్న రీఛార్జ్ వెల్ మానాల కోసం స్థలాలను గుర్తించి వర్షపు నీటిని భూమిలోకి చెప్పించే ఈ నిర్మాణ లు భూగర్భ జలమట్టాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యచరణ గ్రామస్తుల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి వ్యవసాయ సిస్థిరత్వం భూగర్భ జలాల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించి ఈ గ్రామ సభలు ప్రజల్లో కొత్త ఆలోచనలకు నాంది పలకాలని మండల అధికారులు సూచించారు. ప్రతి




చుక్క నీరు భవిష్యత్తుకు పెట్టుబడి అనే సందేశాన్ని ఈ గ్రామసభలు గ్రామస్తులకు చేరవేశాయి. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామా అధికారులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్న దివ్యాంగులు

అక్షర కలం సిద్దిపేట జూలై 24:

అర్హులైన దివ్యాంగులు ప్రతి ఒక్కరు మీరు ఆన్లైన్లో బండ్ల కోసం కానీ వివిధ పరికరాల కోసం అని అప్లై చేసిన వారు అందరూ కూడా ఉదయం 11 గంటల 30 నిమిషాల వరకు మన సిద్దిపేట జిల్లా లోని కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించబడుతుంది కావున అర్హులైన దివ్యాంగులు బండ్లు అందని వారు అందరూ కూడా హాజరు కాగలరని కోరుకుంటూ ఈ ముఖ్య సమావేశానికి కారణం మన పై అధికారులు మన కళ్ళు కప్పి ఒక వ్యక్తికి రెండు వేకిల్స్ ఇవ్వడం జరిగింది అందువలన ఆ వెహికల్స్ ఎలా ఇస్తారో అసలు ఇచ్చారా లేదా క్లారిటీ కోసం అందరం కూడా అక్కడ ధర్నా చేయడం జరుగుతుంది అవి ఇచ్చారని నా దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయి. అదేవిధంగా అధికారులు కూడా మనకు సహకరించి నిజాన్ని నిర్భయంగా ఉన్నది ఉన్నట్టుగా చెబితే బాగుంటుందని తెలియజేస్తూ సోమవారం రోజున కలెక్టరేట్ ముట్టడికి ప్రతి ఒక్క అర్హుడైన ఆన్లైన్లో వెహికల్స్ కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాం గులు అందరూ కూడా హాజరు కాగ లరని కోరుతున్నాను.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట

# ఎట్టకేలకు ఓ విజయం

●తొలి టీ20లో భారత్ గెలుపు ●18 బంతుల్లోనే సూర్యవంశీ అర్ధ సెంచరీ ●జింబాబ్వే 125/7, భారత్ 126/3 ●18 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన సూర్యవంశీ



ఎట్టకేలకు టీమ్ ఇండియా గెలుపు బాట పట్టింది. టీ20 ప్రపంచ చాంపియన్‌గా బ్రిటన్‌లో అడుగుపెట్టి వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో గెలుపెరుగని శ్రేయస్ అయ్యర్‌సేన... జింబాబ్వే పర్యటనలో బోణీ కొట్టింది. యువ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19), యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (50) చెలరేగటంతో తొలి టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ (50, 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) చెలరేగాడు. 18 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. టీ20ల్లో అర్ధ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా నిలిచిన వైభవ్ సూర్యవంశీ.. తనదైన ధనాధన్‌తో 126 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 13.2 ఓవర్లలోనే ఊదేసేలా చేశాడు. ఇషాన్ కిషన్ (35, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (28 నాటౌట్, 24 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులే చేసింది. యువ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) నిప్పులు చెరగటంతో ఆతిథ్య జింబాబ్వే స్వల్ప స్కోరుకే పరిమితమైంది. వెస్లీ మాదవెరె (39, 34 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), ర్యాన్ బర్ల్ (26, 35 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), మారుమణి (27 నాటౌట్, 20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మయాంక్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. భారత్, జింబాబ్వే రెండో టీ20 శనివారం హరారే స్పోర్ట్స్ క్లబ్‌లోనే జరుగుతుంది. ?వైభవ్ అదరహో' 126 పరుగుల ఛేదనలో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (50) చిచ్చరపిడుగులా చెలరేగాడు. అభిషేక్ శర్మ (1) నిరాశపరిచినా.. మరో ఎండ్‌లో వైభవ్ ఇరగదీశాడు. సూర్యవంశీ మెరుపులతో పవర్‌ప్లేలో భారత్ 66 పరుగులు పిండుకుని మ్యాచ్‌ను ఏకపక్షం చేసింది. 4 ఫోర్లు, 4 సిక్సులతో దంచికొట్టిన వైభవ్ సూర్యవంశీ 18 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదాడు. ఫిఫ్టీ బాదిన సూర్యవంశీ.. ఈ ఫార్మాట్‌లో అర్ధ సెంచరీ సాధించిన పిన్న వయస్కుడిగా నిలిచాడు. రికార్డు అర్ధ సెంచరీ తర్వాత వైభవ్ అవుటైనా.. ఇషాన్ కిషన్ (35), శ్రేయస్ అయ్యర్ (28 నాటౌట్) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. అయ్యర్ ఎదురుదాడి చేసేందుకు ఇబ్బంది పడగా.. ఇషాన్ కిషన్ రెండు సిక్సులు, మూడు ఫోర్లతో మెరిశాడు. ఆఖర్లో తిలక్ వర్మ (6 నాటౌట్) తోడుగా శ్రేయస్ అయ్యర్ లాంఛనం ముగించాడు. 13.2 ఓవర్లలో 3 వికెట్లకు 126 పరుగులు చేసిన భారత్.. మరో 40 బంతులు ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాణి (2/26), రిచర్డ్ (1/30) వికెట్లు పడగొట్టారు. ?యువ పేసర్ల పంజా' టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. యువ పేసర్లు అందుకు తగిన ప్రదర్శన కనబరిచారు. ఇన్నింగ్స్ తొలి బంతికే బ్రియాన్ బెనెట్ (0)ను అవుట్ చేసిన మయాంక్ యాదవ్ భారత్‌కు తిరుగులేని ఆరంభం అందించాడు. మరో ఓపెనర్ బెన్ కరన్ (10)ను ప్రిన్స్ యాదవ్ సాగనంపాడు. డియాన్ మేయర్స్ (6), సికిందర్ రజా (4) నిష్క్రమణతో 32/4తో జింబాబ్వే కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో ర్యాన్ బర్ల్ (26), వెస్లీ (39), మారుమణి (27 నాటౌట్) విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పారు. జింబాబ్వేకు గౌరవప్రద స్కోరు అందించారు. శివమ్ దూబె, రవి బిష్ణోయ్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. టాప్ ఆర్డర్ చతికిల పడినా జింబాబ్వే 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసింది. ?సంక్షిప్త స్కోరు వివరాలు జింబాబ్వే ఇన్నింగ్స్ : 125/7 (వెస్లీ మాదవెరె 39, మారుమణి 27, ర్యాన్ బర్ల్ 26, మయాంక్ యాదవ్ 2/18, ప్రిన్స్ యాదవ్ 2/19)భారత్ ఇన్నింగ్స్ : 126/3 (వైభవ్ సూర్యవంశీ 50, ఇషాన్ కిషన్ 35, శ్రేయస్ అయ్యర్ 28, బ్లెస్సింగ్ ముజరబాణి 2/26, రిచర్డ్ 1/30)

## సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!

-సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!
-భారత్‌తో సిరీస్‌కు షెడ్యూల్ ఖరారు
-అఫ్గాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం




ఇటీవల స్వదేశంలో అఫ్గనిస్తాన్‌తో ఓ టెస్టు, మూడు వన్డేల సిరీస్ ఆడిన టీమ్ ఇండియా... ఈ ఏడాది సెప్టెంబర్‌లో అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. అఫ్గనిస్తాన్ గతంలో భారత్ వేదికగా (లక్నో, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడా) స్వదేశీ సిరీస్‌లు ఆడినా, భారత్‌తో పోటీపడలేదు. అఫ్గనిస్తాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుండగా.. తొలిసారి భారత్ విదేశీ సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. సెప్టెంబర్ 13, 15, 17న ఫిరోజ్ షా కోట్ల స్టేడియంలో మూడు టీ20లను షెడ్యూల్ చేశారు. అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. శ్రీలంకతో టెస్టు సిరీస్ ఆగస్టు 27న ముగియనుండగా.. జపాన్‌లో ఆసియా క్రీడలు సెప్టెంబర్ 24 నుంచి ఆరంభం కానున్నాయి. ఈ విరామంలో అఫ్గనిస్తాన్‌తో భారత్ టీ20 సిరీస్‌లో తలపడనుందని సమాచారం

## డబ్ల్యూటీసీ ఫైనల్ ది ఓవల్‌లో..ఖరారు చేసిన ఐసీసీ, ఈసీబీ

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ మరోసారి ఇంగ్లాండ్‌లోనే జరుగనుంది. 2025 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు లార్డ్స్ ఆతిథ్యం ఇవ్వగా.. దక్షిణాఫ్రికా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. 2025 ఫైనల్ లార్డ్స్‌లో విజయవంతం కావటంతో మరో మూడు పర్యాయాలు అక్కడే డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ, ఇటీవల ఇంగ్లాండ్, న్యూజిలాండ్ తొలి టెస్టుకు లార్డ్స్ పిచ్ 'అసంతృప్తికరం' రేటింగ్ అందుకుంది. పిచ్ లోపాలను అంగీకరించిన లార్డ్స్ మేనేజ్‌మెంట్ ఎంసీసీ.. పిచ్ పనులను ఆధునీకరించే ప్రక్రియను మొదలుపెట్టింది. దీంతో 2027 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ వేదికను లార్డ్స్ నుంచి ది ఓవల్‌కు మార్చారు. ది ఓవల్‌లో 2027 జూన్ జూన్9-13న ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ జరుగనుంది. ఈ మేరకు ఐసీసీ, ఈసీబీ (ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు) నిర్ణయం తీసుకున్నాయి.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA

## చెక్ బౌన్స్ కేసులో హీరోకు ఏడాది జైలు శిక్ష



తమిళ నటుడు, నిర్మాత విమల్ చెక్ బౌన్స్ కేసులో చెన్నై చిన్న కేసుల పరిష్కార న్యాయస్థానం ఆయనకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది. 'మన్నర్ వాగైయార' చిత్రం నిర్మాణం కోసం ఫైనాన్షియర్ గోపి వద్ద నుంచి తీసుకున్న సుమారు రూ.4.5 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడంలో విమల్ విఫలమయ్యారు. ఆయన ఇచ్చిన చెక్ బౌన్స్ అవ్వడంతో గోపి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు విచారణ అనంతరం విమల్‌కు శిక్ష పడింది. అయితే, విమల్ తరపు న్యాయవాదుల అభ్యర్థన మేరకు కోర్టు శిక్ష అమలుపై తాత్కాలిక స్టే మంజూరు చేసింది, దీంతో విమల్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం లభించింది.

## కీలక తొలి షెడ్యూల్ పూర్తి

వెంకటేష్, కల్యాణ్ రామ్, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. ఈ సినిమా తొలి షెడ్యూల్ విజయవంతంగా పూర్తైంది. ఈ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ నిర్మించారు. వెంకటేష్, కల్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టి చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్‌లో కీలకమైన టాకీ పార్ట్‌తో పాటు ఓ అద్భుతమైన పాటను చిత్రీకరించారు. చాలా ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించారు. ఈ ఎపిసోడ్స్ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన కల్యాణ్ రామ్ పోస్టర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే అనిల్ రావిపూడి తనదైన క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఇప్పటికే అంచనాలు పెంచారు. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి నటిస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాకి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, నిర్మాత: సాహు గారపాటి, సమర్పణ: సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, అర్చన, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ, సినిమాటోగ్రాఫర్: సమీర్ రెడ్డి, ఎడిటర్: తమ్మిరాజు.



## సరికొత్త ఫాంటసీ ఎంటర్ టైనర్

హిలేరియస్ బ్లాక్‌బస్టర్ 'సామజవరగమన-ను అందించిన తర్వాత శ్రీ విష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి జతకట్టారు. పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఎక్స్‌యుటింగ్ అప్డేట్‌ను షేర్ చేశారు. ఈ చిత్రంలో సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమెను టీమ్‌లోకి వెల్‌కమ్ చెబుతూ విడుదల చేసిన వీడియోలో షూటింగ్ స్పాట్‌లోని ఫన్ వైబ్‌ను చూపించారు. టీమ్ మొత్తం సరదాగా గడిపిన మూమెంట్స్‌తో ఈ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. శ్రీ విష్ణు, రామ్ అబ్బరాజు 2' కంప్లీట్ డిఫరెంట్ స్టయిల్ లో కొత్త కథాంశంతో కూడిన ఫ్రెష్ స్క్రిప్ట్. కాన్సెప్ట్, హై-వోల్టేజ్ హ్యూమర్ ఎక్కువగా ఉండే కథనంతో ఈ చిత్రం నాన్-స్టాప్ వినోదాన్ని అందించబోతోంది. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు.ఈ సినిమాకి రైటర్స్: భాను భోగవరపు, నందు సవిరిగణ.



## మాస్ రాజా రవితేజకు జోడీగా పూజా హెగ్డే!



ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా వెలుగొందిన పూజా హెగ్డే, వరుస ఫ్లాపులతో అవకాశాలు కోల్పోయింది. మూడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, ఆమెకు మాస్ రాజా రవితేజ, శ్రీ విష్ణు నటిస్తున్న భారీ మల్టీస్టారర్ చిత్రంలో అవకాశం వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. 'రాజా రాజా చోర', 'శ్వాగ్' చిత్రాల ఫేమ్ హసిత్ గోలి దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో రానున్న ఈ సినిమాలో రవితేజకు జోడీగా పూజా హెగ్డేను ఫైనలైజ్ చేసినట్లు సమాచారం. ఈ సినిమా ఆమె కెరీర్‌కు మళ్లీ బిగ్ టర్నింగ్ పాయింట్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ

-మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం.



అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 24)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించకపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తించారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను (హెచ్ఎం) ఆదేశించారు. అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో , కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామర్థ్యాన్ని గుర్తించి అభినందించారు.

-ఫ్రైడే డ్రై దేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువకాలం నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

-పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన

మందిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులు, జనన--మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు. పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు వినియోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబాటులో ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.11 లక్షలు అందాయని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరించారు. అలాగే పంచాయతీకి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించినట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించినట్లు బీఎల్వోలు తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్లను కూడా తొలగించినట్లు వివరించారు. ఈ సందర్భంగా తొలగించిన మహిళలకు వారి మెట్టినింటి ప్రాంతంలో ఓటు నమోదు జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. అందుకు బీఎల్వోలు, వారి ఎపిక్ నంబర్లను పరిశీలించిన తర్వాతే జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు, మరో రెండు రోజుల్లో గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రోడ్డు సమస్యకు పరిష్కారం చూపేలా తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళ్లు, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

# నీట్ పేపర్ లీకుల నిరసన పై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజాల హరికృష్ణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

-పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం కు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

-ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

-మోడీ ఈదేశ విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

-విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి

-పట్టణం లో ఉన్న అన్ని కళాశాలలు, పాఠశాలలు బంద్ చేసిన కాంగ్రెస్ నాయకులు

-విద్యార్థులపై పెట్టినా అక్రమ కేసులు తీసి వేయాలి

-నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ





అక్షర కలం సిద్దిపేట జులై 24:

దేశంలో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై నిరసనలు తెలియజేస్తున్నా విద్యార్థుల పట్ల జరిగిన లాఠీఛార్జుకు వ్యతిరేకంగా నేడు నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ తో పాటు సిద్దిపేట పట్టణం లొ ఉన్న అన్ని విద్యా సంస్థలు బంద్ నిర్వహించడం జరిగింది. అనంతరం పాత బస్టాండ్ లొ ఉన్న డాక్టర్ బీర్ అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి తదనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని అన్నారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించడం వల్ల విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ 1. నీట్ ప్రశ్నాపత్రం లీక్‌కు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై వేగవంతమైన విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలి. 2. ప్రశ్నాపత్రం లీక్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. 3. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. 4. ఈ ఘటనల నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి. 5. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ఉండాలి. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు మద్దతుగా వెళ్లిన కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీల అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాసే చర్యలను వెంటనే నిలిపివేయాలని, పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విదంగా కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్న మూడు డిమాండ్లలు అనగా కేంద్ర విద్యాశాఖ మంత్రి అయిన ధర్మేంద్ర ప్రధాన్ తక్షణ రాజీనామా చేయాలి, విద్యార్థుల మీద జరిగిన లాఠీచార్జికి తక్షణమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి, నీట్ పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ కల్పనను అందించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమం లొ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ,ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపిక్రిష్ణ,బొమ్మల యాదగిరి,కలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,జిల్లా మైనారటీ చైర్మన్ రషద్ ,రాజ్ వీర్,న్ స్ యు ఐ అధ్యక్షుడు అజ్మత్,అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి,గాయసుద్దన్,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,డీసీసీ వైస్ ప్రెసిడట్ చంద్ పాషా ,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,టెంపుల్ చైర్మన్ కరుణాకర్,భాగన్న,రాములు,మహిపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ వంశీ..సర్పంచ్లు బాలయ్య,ఏ యం సి డైరెక్టర్లు వినోద్,రాజు,ప్రభాకర్,జీవన్ నాయక్,అశోక్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు చోటఅజ్మత్, జనార్దన్,చిరంజీవి, టెంపుల్ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష,స్రవంతి,ఎర్ర బోలు రాజిరెడ్డి, సత్యనారాయణ, అతిక్, మున్న, ఖాజా, సుదీర్, నాగరాజు, పవన్, సంతోష, లహరి, ఉమ,సన , నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన.

-రావులపల్లి.రాంప్రసాద్,మానే. రామకృష్ణ,

అక్షర కలం / భద్రాచలం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక.రామారావు, (కేటీఆర్) 50వ జన్మదిన సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యపరిస ్థితినిఅడిగి తెలుసుకున్నారు. కేటీఆర్.జన్మదినాన్నిప్రజాసేవా దినోత్సవంగా నిర్వహించాలని పార్టీశ్రేణుల కుపిలుపు నిచ్చిననేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకు లుతెలిపారు. ఈకార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గఇన్‌చార్జి రావులపల్లి. రాంప్రసాద్, నియోజకవర్గ నాయకుడు మానె. రామకృష్ణ,తో పాటుపార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడిన వారు ప్రజా సంక్షేమం,అభివృద్ధి పట్ల కేటీఆర్ చూపుతున్న అంకిత భావంయువతకు ఆదర్శమని కొనియాడారు. అలాగే భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల నువెంట నేపరిష్క రించాల నివారుడిమాండ్. చేశారు. ఆసుపత్రికి అవసరమైన వైద్యసిబ్బంది, పడకలు, వైద్యపరి కరాలు,తాగునీరు,పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపా యాలను కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచ లంప్రజల కుమెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక



చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు,ఈ అంశంపై దృష్టి సారించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ విజయవంతం :






అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి,( జులై,24)

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్‌య్, ఎన్ఎస్‌యూఐ సంయుక్త పిలుపుతో శుక్రవారం నిర్వహించిన ఈ బంద్‌కు జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లోనూ విద్యార్థులు, యువత ప్రతిస్పందించారు. కాలేజీలకు తరగతులకు హాజరుకాకుండా విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలోని ఎన్నో కాలేజీల వద్ద విద్యార్థులు గుమికూడి నినాదాలు చేస్తూ విద్యా వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలపై నిరసన తెలిపారు. మరికల్ మండలంతో పాటు ఇతర మండలాల్లో కూడా విద్యార్థి, యువజన సంఘాలు ర్యాలీలు నిర్వహించి బంద్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొ ంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరి ంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, విద్యార్థుల కష్టాలు, ఆశలు పట్టించుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు కలంకమని అభిప్రాయపడ్డారు. ఎస్ఎఫ్‌య్ రాష్ట్ర సభ్యుడు నరహరి మాట్లాడుతూ, విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యంగా ఉండేలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. విద్యా రంగాన్ని కేంద్రీకరణ దిశగా, వ్యాపారపరంగా మలిచే విధానాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు దామోదర్ మాట్లాడుతూ, పరీక్షా వ్యవస్థలో స్పష్టత, నిష్పక్షపాతత్వం అత్యంత అవసరమని అన్నారు. పరీక్షలు నిర్వహించే విధానంలో లోపాలు, అవినీతితో విద్యార్థుల భవిష్యత్తు చీకటిలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా పరీక్షల నిర్వహణను పూర్తిగా మారుస్తూ, ప్రస్తుత పరీక్షా సంస్థను రద్దు చేయాలని కోరారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఎం.డి. అన్వర్ మాట్లాడుతూ, ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీ దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. ఆ ఘటనలపై స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రశ్నించడం, నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలను తాము సహించబోమని హెచ్చరించారు. ఎస్ఎఫ్‌య్ నారాయణపేట జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. విద్యా కేంద్రీకరణ పేరుతో రాష్ట్రాల అధికారం, విద్యార్థుల ప్రయోజనాలు తగ్గించే చర్యలను నిలిపేయాలని చెప్పారు. వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని, విద్యా విధానాల రూపకల్పనలో విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కూడా ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తామని నాయకులు ప్రకటించారు. కాలేజీల బంద్‌కు సహకరించిన విద్యార్థులు, యువత, విద్యా సంస్థల యాజమాన్యాలు, స్థానిక ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన డిమాండ్లు : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. పరీక్షా వ్యవస్థలో పారదర్శకతకు భంగం కలిగిస్తున్న ప్రస్తుత పరీక్షా సంస్థను రద్దు చేయాలి. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన లాఠీ దాడులపై స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలి. వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును ఉపసంహరించుకోవాలి. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

అక్షరకలం తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సర్ పైన ప్రత్యేక కథనం (స్పెషల్ ఆర్టికల్)

అక్షరకలం :రంగారెడ్డి

ఇంకా 10 రోజులే... మీ ఓటు హక్కును కాపాడుకోవాలంటే ఇప్పుడే స్పందించండి ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బీఎల్‌వోలకు అందజేయండి -- నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు కోల్పోయే అవకాశం ప్రతి ఓటరి భాగస్వామ్యంతోనే సంపూర్ణ ఓటరు జాబితా -- రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి పిలుపుప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు. ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే అత్యంత కీలకమైన ప్రక్రియ ఎన్నికలు. అలాంటి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం తప్పనిసరి. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ -- సర్ ) కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం లక్ష్యం కొత్త ఓటర్లను నమోదు చేయడమే కాకుండా, ఓటరు జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకమైనదిగా, తప్పులులేనిదిగా రూపొందించడం కూడా.

ఈ కీలక కార్యక్రమం ముగియడానికి ఇంకా కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి జిల్లా ప్రజలకు అత్యంత ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో)కు అందజేయని ప్రతి ఓటరు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

**-ఎన్యూమరేషన్ ఫారం ఎందుకు అంత ముఖ్యమైనది?**

ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సవరణలో ప్రతి ఓటరి వివరాలను మరోసారి ధృవీకరిస్తున్నారు. ఓటరు పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఇతర అవసరమైన సమాచారం సక్రమంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం ఈ ప్రక్రియ ఉద్దేశం. ఈ వివరాల ఆధారంగానే తుది ఓటరు జాబితా రూపొందుతుంది. అందువల్ల ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారంలో అవసరమైన వివరాలను జాగ్రత్తగా నమోదు చేసి, సంతకం చేసి, గడువు ముగిసేలోపు సంబంధిత బీఎల్‌వోకు తప్పనిసరిగా అందజేయాలి.

**-గడువులోగా సమర్పించకపోతే ఏమవుతుంది?**

జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్దేశించిన గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని పక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సంబంధిత ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉంది.

ఒక్కసారి పేరు తొలగించబడితే, తరువాత మళ్లీ నమోదు చేసుకోవడానికి అదనపు ప్రక్రియను అనుసరించాల్సి రావచ్చు. అప్పటివరకు జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతతో తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**-ఓటు హక్కు... కేవలం హక్కే కాదు, బాధ్యత కూడా**

భారత రాజ్యాంగం ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. ఈ హక్కు ద్వారా ప్రజలు తమ పాలకులను ఎన్నుకుంటారు. మంచి పాలన, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాస్వామ్య బలోపేతం అన్నీ ఓటు ద్వారానే సాధ్యమవుతాయి. ఒక్కో ఓటు దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుంది. అలాంటి విలువైన హక్కును చిన్న నిర్లక్ష్యం కారణంగా కోల్పోవడం ఎవరికీ మంచిది కాదు. అందువల్ల ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**-కుటుంబ సభ్యులందరూ పరిశీలించండి**

ఎన్యూమరేషన్ ఫారం కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, కుటుంబ బాధ్యత కూడా. మీ ఇంట్లోని ప్రతి అర్హుడైన ఓటరు ఫారం పూర్తి చేశారా లేదా ఒకసారి పరిశీలించండి. తల్లిదండ్రులు, భార్యాభర్తలు, పిల్లలు, పెద్దలు అందరి వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో నిర్ధారించుకోండి.

అలాగే మీ బంధువులు, స్నేహితులు, పొరుగువారిలో ఇంకా ఫారాలు సమర్పించని వారు ఉంటే వారికి కూడా ఈ విషయాన్ని తెలియజేయండి. ప్రతి ఒక్కరూ స్పందిస్తేనే జిల్లాలో వందశాతం లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.

**-రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుత పురోగతి**

జిల్లాలో ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఇంకా అనేక మంది ఓటర్లు ఫారాలు సమర్పించాల్సి ఉంది. ఇప్పటివరకు నమోదైన నియోజకవర్గాల వారీ పురోగతి ఇలా ఉంది: - ఇబ్రహీంపట్నం -- 66.31% - ఎల్.బి. నగర్ -- 45.95% - మహేశ్వరం -- 50.18% - రాజేంద్రనగర్ -- 51.94% - లింగంపల్లి -- 50.88% - చేవెళ్ల -- 76.37% - కల్వకుర్తి -- 83.84% - షాద్‌నగర్ -- 81.82% మొత్తం -- 57.70% ఈ గణాంకాలను పరిశీలిస్తే, కొన్ని నియోజకవర్గాల్లో మంచి పురోగతి కనిపిస్తున్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో ఇంకా పెద్దఎత్తున ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

**-ఇంకా ఆలస్యం చేయవద్దు**

ఇప్పటికే ఫారం అందుకున్నప్పటికీ "రేపు చూద్దాం", "తర్వాత ఇస్తాం" అనే నిర్లక్ష్యాన్ని వీడాలి. చివరి రోజుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ రోజే సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి ఫారాన్ని సమర్పించడం ఉత్తమం.

**-జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా పూర్తి చేసి గడువు ముగిసేలోపు బీఎల్‌వోకు అందజేయాలి. మీ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయండి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పిలుపునిచ్చారు.

**-ప్రతి ఓటరికి సందేశం**

మీ ఓటు -- మీ స్వరం. మీ పేరు -- ఓటరు జాబితాలో ఉండాలిమీ ఫారం -- వెంటనే బీఎల్‌వోకు అందజేయాలి. ఇంకా 10 రోజులే... ఈ రోజే స్పందించండి. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి

# తాత ఆశయాలను కొనసాగిస్తా ప్రజలకు మరింత సేవ చేస్తా

**-వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి**

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..**

జమ్మికుంట,జూలై24 ( అక్షర కలం ) :

రాజ్యసభ సభ్యుడిగా,రాజకీయాల్లో ప్రభుత్వం క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు ఆనాటి భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు చేదోడువాదోడుగా ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో కీలక కృషి చేసిన మహానుభావుడు వొడితల రాజేశ్వర్ రావు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రణవ్. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు,ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి ప్రణవ్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాజేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష ఉండకూడదని విద్యాసంస్థలను నెలకొల్పి వారికి ఉచిత విద్యను అందించారని,ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి పనులు రాజ్యసభ సభ్యుడిగా చేశారని,ఇప్పటికీ వారి అభివృద్ధి ఆనవాళ్లు ఇంకా ఉన్నాయని అన్నారు.వారు చూపిన బాటలో ప్రజలకు మరింత సేవ చేస్తానని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్మన్



అంజలి,కౌన్సిలర్లు,దేవాలయాల చైర్మన్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్లు,డైరెక్టర్లు,అన్ని మండలాల,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డ్ సభ్యులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్ల బ్లాక్ ఫిల్మ్‌లపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

**-కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో ప్రత్యేక తనిఖీలు**

**-నిబంధనలకు విరుద్ధమైన కార్ల అద్దాల ఫిల్మ్‌ల తొలగింపు**

-కరీంనగర్, జూలై 24 (అక్షర కలం):

కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలుపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల భద్రత,నేరాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కార్ల అద్దాలకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శుక్రవారం కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,కార్ల అద్దాలకు అమర్చిన అక్రమ బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ,భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వాహనాల ద్వారా జరిగే నేరాలు,అక్రమ రవాణా, మహిళల భద్రత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో బ్లాక్ ఫిల్మ్‌లతో తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**-బ్లాక్ ఫిల్మ్‌లు ఎందుకు ప్రమాదకరం?**

కార్ల అద్దాలకు నల్లటి ఫిల్మ్‌లు అమర్చడం వల్ల వాహనం లోపల ఉన్నవారు బయటివారికి కనిపించరు. ఈ పరిస్థితిని కొందరు అసాంఘిక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. నేరాలకు పాల్పడిన వ్యక్తులు,అక్రమ వస్తువుల రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలకు ఇటువంటి వాహనాలను వినియోగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పోలీసులు తనిఖీలు నిర్వహించే సమయంలో కూడా వాహనం లోపల ఎవరు ఉన్నారో గుర్తించడం కష్టమవుతుంది. అంతేకాకుండా రాత్రి సమయంలో లేదా వర్షపు వాతావరణంలో బ్లాక్ ఫిల్మ్‌ల కారణంగా డ్రైవర్‌కు బయట పరిస్థితులు స్పష్టంగా కనిపించవు. దీంతో దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం పెరుగుతుందని ట్రాఫిక్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**-నిబంధనలు ఏమంటున్నాయి?**

మోటారు వాహనాల నిబంధనల ప్రకారం వాహనాల ముందు, వెనుక అద్దాల ద్వారా కనీసం 70 శాతం కాంతి లోపలికి ప్రసారం కావాలి. పక్క అద్దాల ద్వారా కనీసం 50 శాతం కాంతి వెళ్లేలా ఉండాలి. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కంపెనీ నుంచి వచ్చిన ఫ్యాక్టరీ-ఫిట్టెడ్ గ్లాస్‌పై అదనంగా ఎలాంటి బ్లాక్ ఫిల్మ్ లేదా ఇతర టింటెడ్ ఫిల్మ్‌లను అతికించడం అనుమతించబడదు. కాబట్టి కాంతి ప్రసార శాతం ఉన్నా, తర్వాత అమర్చిన ఫిల్మ్‌లు చట్టవిరుద్ధంగానే పరిగణించబడతాయి.

**-నగరంలో కొనసాగనున్న ప్రత్యేక డ్రైవ్**

ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్ ఒక్కరోజుతో ముగిసేది కాదని,నగరంలోని ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాలు,జాతీయ రహదారులపై



కూడా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. బ్లాక్ ఫిల్మ్‌లతో పాటు నెంబర్ ప్లేట్ నిబంధనలు,సీట్ బెల్ట్ వినియోగం, హెల్మెట్ ధరించడం,డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**-వాహనదారులకు పోలీసుల సూచనలు...**

వాహనదారులు స్వచ్ఛందంగా తమ కార్లపై ఉన్న అక్రమ బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని పోలీసులు సూచించారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫిల్మ్‌లు అమర్చినట్లు గుర్తిస్తే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే రోడ్డు భద్రత మెరుగుపడుతుందని,నేరాల నియంత్రణకు కూడా ప్రజల సహకారం ఎంతో అవసరమని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

# విధి నిర్వహణలో గుండెపోటుతో యువకుడు మృతి

జమ్మికుంట, జూలై24 ( అక్షర కలం ) :



జమ్మికుంట ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీణవంకకు చెందిన మౌటం అరవింద్ (29) గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విధుల్లో ఉండగానే ఉదయం అస్వస్థతకు గురికావడంతో చికిత్సకు తరలిం చేలోపే కన్నుమూశాడు. ఈ ఘటనతో ఫైర్ స్టేషన్‌లో విషాద ఛాయలు అలుము కున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే అరవింద్‌కు వివాహం జరగగా, ఏడాది తిరగకముందే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులు, సహచరులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

**-ప్రభుత్వ రాయితీలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**-లాభాలు పొందిన రైతుల తోటల సందర్శనతో ప్రోత్సాహం**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్, జూలై 24 ( అక్షర కలం ):

దీర్ఘకాలికంగా రైతులకు ఆదాయం అందించే ఆయిల్ ఫామ్ సాగును జిల్లాలో మరింత విస్తరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలు, ఆయిల్ ఫామ్ సాగు ప్రయోజనాలను రైతువేదికలు, గ్రామపంచాయతీల ద్వారా విస్తృతంగా వివరించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు పొందుతున్న రైతుల తోటలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, అవసరమైతే జిల్లాలోనే నర్సరీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఈవోలకు లక్ష్యాలు నిర్దేశించి సాగు విస్తీర్ణం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2,640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టగా, ఈ ఏడాది మరో 1,000 ఎకరాల లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, సన్నకారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం జిల్లాలో 450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట కోతకు రాగా 850 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు వివరించారు. ఒక్కో టన్నుకు రూ.23,783 చెల్లిస్తున్నామని.. వారం రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలి

**-పైపులైన్ లీకేజీలు, అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు**

**-ఎల్ఎండీ నీటి నిల్వలపై నిత్య పర్యవేక్షణకు ఆదేశం**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్, జూలై 24 ( అక్షర కలం ):



కరీంనగర్ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, నగరపాలక సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి పైపులైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలని, అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జ్వరం మూడు రోజులకు మించి ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి

-ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులను అరికట్టాలి



గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

వర్షాకాలంలో డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు,టైఫాయిడ్, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సంధ్యకిరణ్మయి సూచించారు.శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని నిర్వహించిన “పొడి దినం” అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ,ఈ నెల 6వ తేదీ నుంచి ఎన్‌సీవీబీడీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక జ్వర సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జ్వర బాధితులను గుర్తించి వివరాలు సేకరిస్తున్నారని, అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు,చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రిలో అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జ్వరం మూడు రోజులకంటే ఎక్కువ కొనసాగితే డెంగీ పరీక్షలు, అనంతరం అవసరమైతే మలేరియా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం,నీటి నిల్వ పాత్రలకు మూతలు పెట్టడం, దోమతెరలు వినియోగించడం, పూర్తి శరీరాన్ని కప్పే దుస్తులు ధరించడం,కాచి చల్లార్చిన నీరు తాగడం,పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.వర్షంలో తడిసిన తర్వాత జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా పిల్లల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఆయాసం,అధిక జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. “చికిత్స కంటే నివారణే మేలు” అనే సందేశంతో ప్రతి మంగళవారం, శుక్రవారం “పొడి దినం” పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమలు,ఈగలు పెరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ప్రసూన రాణి, డీపీఎచ్ఎన్ఓ వరలక్ష్మి, స్థానిక వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రీ-సర్వే ద్వారా భూముల హక్కులకు శాశ్వత భద్రత

-రైతులు పూర్తి సహకారం అందించాలి

-సంగెం గ్రామంలో భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సు

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల / కోరుట్ల, జూలై 24 (అక్షర కలం)




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ-సర్వే కార్యక్రమం శుక్రవారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.

-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలి

రీ-సర్వే ద్వారా గ్రామంలోని అన్ని భూములను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మ్యాపులను రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు చురుకుగా పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూ భారతి రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దు ను శాశ్వతంగా నిర్ధారిస్తారు. అనంతరం గ్రామ కంఠం (ఇళ్ల విస్తీర్ణం ఉన్న ప్రాంతం)లోని ప్రతి ఇంటిని ఆధునిక సర్వే పరికరాల ద్వారా మళ్లీ కొలిచి పాయింట్లు నమోదు చేసి, గ్రామంలోని ఇళ్ల సరిహద్దులను ఖరారు చేస్తారు. తదుపరి దశలో ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి సర్వే నిర్వహిస్తారు. ఇందులో ప్రభుత్వానికి చెందిన చెరువులు, కాలువలు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, పోరంబోకు భూములు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ఖచ్చితంగా మ్యాపింగ్ చేసి నమోదు చేస్తారు. గ్రామ సరిహద్దు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టా భూముల రీ-సర్వే ప్రారంభమవుతుంది. ఇందుకోసం ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం 9(1) నోటీసు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారు. నోటీసులో పేర్కొన్న తేదీ, సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద హాజరుకావాలని సూచించారు. సర్వే సమయంలో రైతు ప్రస్తుతం అనుభవిస్తున్న (ఎంజాయ్మెంట్‌లో ఉన్న) భూమి ఆకృతి, హద్దులు, మూలల పాయింట్లు, భూమి యొక్క వాస్తవ స్థితిని ఆధునిక సర్వే పరికరాల సహాయంతో నమోదు చేసి, ఖచ్చితమైన కో-ఆర్డినేట్లతో కొత్త డిజిటల్ మ్యాపులు రూపొందిస్తారు. రైతులు గ్రామ సరిహద్దు నిర్ణయించే సమయంలో, తమ భూముల సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండి, తమ భూమి హద్దులను స్పష్టంగా చూపించి సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతోనే భూ భారతి రీ-సర్వే కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్ కుమారస్వామి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

-కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి




ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లీ రంగస్వామి మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం జరిపిన లాఠీచార్జికి నిరసనగా నేడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర లో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది . దేశంలో అనేకసార్లు నీట్ పేపర్ లీకేజ్ కావడం దురదృష్టకరము దేశంలో ఎన్నో ఆశలతో నీట్ విద్యార్థులు పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వం ప్రశ్న పత్రం లీకేజ్ చేసి వాళ్ళ ఆశలపై నీళ్లు చల్లడం జరిగింది సిజెపి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఢిల్లీకి చేరుకున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన, ప్రజాస్వామ్య విరుద్ధ చర్య. తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం సిగ్గుచేటు. నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబించడం తగదు. విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నాలను వెంటనే విరమించి, వారి న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలి. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. విద్య హక్కును పరిరక్షించే వరకు, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పి డి ఎస్ యు, జిల్లా అధ్యక్షులు హలీం పాషా,ఎన్ ఎస్ యు ఐ, జిల్లా అధ్యక్షులు వెంకటేష్, పి డి ఎస్ యు, ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రవీణ్ నాయకులు దేవేందర్ , శంకర్ ,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుడికి జీవితకాల కఠిన కారాగార శిక్ష

అక్షర కలం సిద్దిపేట జూలై 24:

సిద్దిపేట్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులోని నిందితుడు బండి రమేష్(35)అనే వ్యక్తికి న్యాయస్థానం జీవిత ఖైదీ జైలు శిక్ష తో పాటు 12,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం న్యాయమూర్తి వై. జయప్రసాద్ తీర్పు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో 12/03/2024న కేసు నమోదు చేయడమైనది. ఈ కేసులో దర్యాప్తు అధికారి అప్పటి ఇన్స్పెక్టర్ ఎం . శ్రీను , అప్పటి ఎస్ఐ జి. అపూర్వ రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేయడమైనది. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములువాదనలు వినిపించగా, ప్రస్తుత ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ , ఎస్ఐ డి. నవత, సాక్షాలు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి , సీడీఓ రవి సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారని పేర్కొన్నారు. సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం న్యాయమూర్తి వై. జయ ప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించి జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు 12,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

అక్షరకలం :రంగారెడ్డి






ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో పని చేయాలని ప్రతి మండలంలో పాఠశాలల వారీగా యూనిఫాం తయారీ పనులకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు. యూనిఫాం తయారీలో లినాణ్యత (క్వాలిటీ )లితో పాటు లక్ష్య సాధన (క్వాంటిటీ ) కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. వస్త్రాల స్వీకరణ, బల్క్ కటింగ్, విద్యార్థుల కొలతల ప్రకారం వ్యక్తిగత కటింగ్, కుట్టింపు, పరిశీలన, పాఠశాలలకు అప్పగింత వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం బలోపేతం చేసి, ఎంఈఓలు, ఏపీఎంలు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు (ఎస్ఎంసీలు) కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో బాధ్యతలు ఎవరు నిర్వర్తించాలనే విషయాన్ని ముందుగానే నిర్ణయించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు, సంబంధిత సిబ్బందితో సమన్వయం కొనసాగిస్తూ పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. నిర్ణయించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, పిడి మెప్మా వెంకట నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత ఆర్.సి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-జిల్లా సీఈఓ గౌతం రెడ్డి

రాయికల్, జూలై 24 (అక్షర కలం):

జగిత్యాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీఈఓ గౌతం రెడ్డి రాయికల్ మండలంలోని అల్లిపూర్--సింగరావుపేట జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఆహార ధాన్యాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల మరుగుదొడ్లు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన సీఈఓ, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ ప్రకారమే విద్యార్థులకు పోషకాహారం అందించాలని,పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు



సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 24:

సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఎంఎఫ్ఎంఈ సింగిల్ విండో డ్రైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంపొందించడంలో పిఎంఎఫ్ఎంఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు విలువను జోడించి, నాణ్యమైన ఆహార ఉత్పత్తులుగా మార్కెట్ లోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం





చేసుకొని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం సిద్ధం చేసిన ప్రతి పిఎంఎఫ్ఎంఈ దరఖాస్తుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సంబంధిత బ్యాంకులకు పూర్తి స్థాయిలో సమర్పించి, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లు ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రుణాలు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పథకం క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందించి, యూనిట్ల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకులు, సెర్ప్, పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, లబ్ధిదారులకు ఎదురయ్యే ప్రతి సమస్యను సింగిల్ విండో విధానంలో పరిష్కరించి, పథకం అమలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, గ్రామీణ యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం బ్యాంకుల వారీగా జిల్లా స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి అంజయ్య, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, శాఖల మేనేజర్లు, సెర్ప్ ఎపిఎంలు, సిసిలు, మెప్మా సిబ్బంది, పిఎంఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీకి వేలది పద్మావతి రాజీనామా

అక్షరకలం కోదాడ

సీపీఎం పార్టీలో ఉపాధి హామీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న వేలది పద్మావతి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, అలాగే అన్ని పార్టీ బాధ్యతలకు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఎం పట్టణ కార్యదర్శి ముత్యాలకు ఆమె రాజీనామా లేఖను అందజేశారు.రాజీనామా లేఖలో పద్మావతి మాట్లాడుతూ, సీపీఎం పార్టీలో పనిచేసిన కాలంలో పార్టీ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహించానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేశానని, ముఖ్యంగా భూమిలేని పేదలకు ఇళ్ల స్థలాలు, గృహాల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించానని తెలిపారు.అయితే, ఇటీవల కాలంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా తనకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని, పార్టీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించుకునే పరిస్థితి లేకపోవడంతో పాటు వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో వెల్లడించారు. ఇప్పటి వరకు తనతో కలిసి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.



# మున్సిపల్ చెత్తలో హాస్పిటల్ వేస్ట్ వేస్తే... 'కేసే'.!

**-చెత్తలో బయోమెడికల్ వ్యర్థాలు కలిపితే చట్టపరమైన చర్యలు**
**-ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లపై కఠిన ఆంక్షలు**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, ప్రాసిక్యూషన్ తప్పదు**
**-ఐఎంఏ వైద్య ప్రతినిధులతో సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ హెచ్చరిక**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నగర ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఆసుపత్రులు, క్లినిక్‌ల నుంచి వెలువడే బయోమెడికల్ వ్యర్థాలను మున్సిపల్ పారిశుద్ధ్య చెత్తలో కలపడం తీవ్రమైన నేరమని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి. వంశీ కృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, వైద్య ప్రతినిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2016 అమలుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లు, డెంటల్, వెటర్నరీ ఆసుపత్రుల యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శాస్త్రీయ పద్ధతిలోనే నిర్వీర్యం చేయాలని స్పష్టం చేశారు.



**-సాధారణ చెత్తతో కలపకూడదు...**

సూదులు, సిరంజీలు, రక్తంతో కలుషితమైన బ్యాండేజీలు, గ్లోవ్స్, శస్త్రచికిత్స మరియు ప్రయోగశాల వ్యర్థాలను సాధారణ తడి లేదా పొడి చెత్తలో కలపడం చట్టవిరుద్ధం. బయోమెడికల్ వ్యర్థాలను తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన అధీకృత ఏజెన్సీల ద్వారా మాత్రమే సేకరించి, శుద్ధి చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాలి. నిబంధనలు అతిక్రమించి మున్సిపల్ వాహనాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో బయోమెడికల్ వ్యర్థాలు పారబోస్తే సదరు వైద్య సంస్థలపై భారీ జరిమానాతో పాటు చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ?"నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ కార్పొరేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. ఈ పారిశుద్ధ్య యజ్ఞంలో వైద్య రంగంలో ఉన్న ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో సహకరించాలని కోరారు. ?ఈ సమావేశంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రదీప్ రెడ్డి, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ రమేష్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ ప్రదీప్ తదితర ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన పాలకవర్గం కొలువుదీర్పు

**-చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పొట్టోల శ్యామ్ గౌడ్**

అక్షరకలం బిబినగర్

బిబినగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ నూతన పాలకవర్గం శుక్రవారం అధికారికంగా కొలువుదీరింది. నూతన చైర్మన్‌గా పొట్టోల శ్యామ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ అనంతరం వైస్ చైర్మన్‌గా వాకిటి చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా గండు బస్వాయ్య యాదవ్, అంబెపు బాల్ రాజ్, ఉప్పలంచి శ్రీకాంత్, సురకంటి ధన్పాల్ రెడ్డి, వనం శ్రీశైలం గౌడ్, భానోత్ వినోద్ నాయక్, రంగోళ శ్రీనివాస్ ముదిరాజ్, కట్ట పెంటమ్మ, శెట్టి బాలమణి, మైలారం నర్సింహ్మా, వంగూరి శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.

**-రైతుల సంక్షేమమే ధ్యేయం..**

ఈ సందర్భంగా చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ... భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, రైతుల సంక్షేమం మరియు సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ పిఏసిఎస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, బిబినగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

**-శుభాకాంక్షల వెల్లువ...**

నూతన పాలకవర్గ సభ్యులకు బిబినగర్ ప్రాంత ప్రజాప్రతినిధులు, సహకార సంఘ సభ్యులు, స్థానిక రైతులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి



పింగళి రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి బసవయ్య, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గోరింటాకు వేడుకలు



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం గోరింటాకు సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మన సంప్రదాయాలు, వాటి వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. విద్యార్థినులు, ఈ సంబరాలలో ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులకు సహజ సిద్ధమైన గోరింటాకును అలంకరిస్తూ ఆషాడ మాసపు పాటలతో సందడి చేశారు. ?ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకును గౌరీదేవి అనుగ్రహం, సౌభాగ్యానికి ప్రతీకగా గోరింటాకును భావిస్తారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను అరికట్టడానికి, శరీరంలో వేడిని తగ్గించడానికి గోరింటాకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుందని తెలిపారు. దీని వెనుక ఉన్న శాస్త్రీయతను వివరించారు. ప్రస్తుత కాలంలో ?రసాయన కోన్లకు దూరంగా ఉండి, ప్రకృతిసిద్ధమైన ఆచారాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 24:



ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతంపై రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



అక్షరకలం బిబినగర్

బీబీనగర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో బాగంగా లబ్ది దారులకు చెక్కులను పంపిణి చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు పంజాల రామంజనేయులు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టి అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల అంజనేయులు గౌడ్, ఉప్పసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పాలంచి శ్రీకాంత్, వార్డ్ సభ్యులు పంజాల ప్రవీణ్,సోమా ముత్యాలు కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్ ను ఆశ్రయించండి



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 24:

మహిళలు, బాలికలు సమాజంలో ఎదురయ్యే వేధింపులను సహించకుండా, షీ టీమ్స్ ను ఆశ్రయించాలని జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి సూచించారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని సనాతన తెచలాబ్స్ సాఫ్ట్వేర్ ఉద్యోగులకు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ పర్యవేక్షణలో, జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ, మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమరవాణా, ట్రాఫిక్ నియమాలు, టి–సేఫ్ యాప్, షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ, హెల్ప్‌లైన్ నెంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శ్రవణ్, శ్రీలత, సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి,మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

-బాసు హనుమంతు నాయుడు

-మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్



గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లిభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు,భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర దిక్సూచి గా" శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు నిర్వహించారు. అంతక ముందు పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

-ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు, ఐటీ రంగ ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి, సుస్థిరమైన పాలన కోసం కేటీఆర్ ఎల్లప్పుడూ కృషి చేస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు...జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు పర్యావరణంపై -అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు...ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన హరీష్ రావు

-రైతులకు కరెంట్ సరఫరాపై క్షేత్రస్థాయిలో ఆరా

-సబ్‌స్టేషన్ లాగ్ బుక్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన బీఆర్ఎస్ బృందం

-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి పరిశీలన

అక్షరకలం వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల పరిధిలోని సోలేపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి ఆయన శుక్రవారం సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్‌స్టేషన్ లాగ్ బుక్‌ను స్వయంగా తనిఖీ చేసిన హరీష్ రావు, వ్యవసాయ రంగానికి రోజుకు ఎన్ని గంటల పాటు విద్యుత్ సప్లై చేస్తున్నారు, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా కరెంట్ కోతలు ఎదురవుతున్నాయా అనే విషయాలపై రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. రైతాంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 24:





భూముల రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం సంబంధిత అంశాలను పరిశీలించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో దాదాపు 90 శాతం పూర్తి అయిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో సేకరించి బూత్ స్థాయి అధికారులు యాప్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని చిన్న వెంకటాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికలో ఒక ఉపాధ్యాయుడు గైర్హాజరు అయినట్లుగా గమనించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, సెలవు పత్రం లేని పక్షంలో షోకాజ్ నోటీసు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్పంచ్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్‌కు డెడ్‌లైన్

-ఆత్మకూరు, మోత్కూరు రోడ్డుపై మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ

-3 రోజుల్లో పనులు మొదలుపెట్టకపోతే టెండర్ రద్దు

-కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం నుంచి మోత్కూరు వెళ్లే ప్రధాన రహదారి పనుల్లో జాప్యంపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు, రవాణా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో, ఆ మార్గంలో ప్రయాణిస్తున్న మంత్రి వెంటనే తన వాహనాన్ని ఆపి పరిస్థితిని నేరుగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కూడా పాల్గొన్నారు. రోడ్డు అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను నాయకులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

-కాంట్రాక్టర్‌కు మంత్రి క్లాస్..

పనులు ఎందుకు నిలిచిపోయాయనే అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అక్కడి నుంచే కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి వివరణ కోరారు. పనుల్లో అలసత్వం వహించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి, ఎట్టి పరిస్థితుల్లోనూ రాబోయే 2 నుంచి 3 రోజుల్లో పనులను తిరిగి ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశించిన గడువులోగా పనులు ప్రారంభించకపోతే సంబంధిత టెండర్‌ను తక్షణమే రద్దు చేస్తాం. వేరే ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించి అయినా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తాం. ప్రజా సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి రోడ్డులో మిగిలిపోయిన కొంతమేర నిర్మాణ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి హెచ్చరికతో దిగివచ్చిన కాంట్రాక్టర్, రెండు మూడు రోజుల్లోనే రోడ్డు నిర్మాణ పనులను పునఃప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

-అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించం...

ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు పనుల పరిశీలన

-పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి యువ నాయకులు

గండీడ్, జూలై 24. అక్షర కలం :

మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను యువ నాయకులు టైగర్ రవీందర్, రిపోర్టర్ వెంకటేష్, ఎఫ్ఏ కురుమయ్య శుక్రవారం పరిశీలించారు. ఆలయానికి వెళ్లే మార్గంలో చేపడుతున్న మట్టి రహదారి పనుల పురోగతిని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి సౌకర్యం లేక ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రహదారి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. రహదారి పనులు పూర్తయితే వర్షాకా లంలోనూ ఆలయానికి రాకపోకలు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పనులు చేపట్టే సమయంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత ప్రమాణాల మేరకు రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. పనులను వేగవంతం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా చేపడుతున్న పనులు ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు టైగర్ రవీందర్, రిపోర్టర్ వెంకటేష్, ఎఫ్ఏ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మందమర్రి, జూలై 24 అక్షర కలం:

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కేటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా ఏరియాలోని పలు గనులు, విభాగాలలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో టిబిజికెఎస్ శ్రేణులు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు మాట్లాడుతూ, ముందుగా కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చేలా కేసిఆర్ నేతృత్వంలో ఆయన



తనయుడు కేటీఆర్ పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను దేశం గర్వించే విధంగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో కేటిఆర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఐటీ రంగంలో సైతం తనదైన ముద్ర వేస్తూ, రాష్ట్రాన్ని ఐటి రంగంలో మేటిగా తీర్చిదిద్దడంలో కేటిఆర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఐటీ రంగ విస్తరణతో రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి లభించాయన్నారు. కేటీఆర్ సేవలను ప్రతిపక్ష పార్టీలు సైతం ప్రశంసించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్



మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన**

ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అణిచివేతకు, దమనకాండకు నిరసనగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో చేపట్టిన ధర్నాకు మద్దతు తెలుపుతూ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల సమీపంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్నెంకొండలో తొలి ఏకాదశి సందడి

**-భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు..**

**-తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం**

మహబూబ్‌నగర్, జూలై 24. అక్షర కలం :

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం తొలి ఏకాదశి పర్వదినం కావడంతో స్వామివారి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

**-తెల్లవారుజాము నుంచే దర్శనం**

తొలి ఏకాదశి సందర్భంగా శనివారం తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం ప్రారంభమై రోజంతా కొనసాగుతుందని ఆలయ చైర్మన్ మధుసూదన్ కుమార్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు దర్శన ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు క్యూలైన్లలో క్రమశిక్షణతో ఉండి స్వామివారిని దర్శించుకోవాలని సూచించారు.

**-సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లతో పాటు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. సహకరించాలి తొలి ఏకాదశి సందర్భంగా మన్నెంకొండకు వచ్చే భక్తులు ఆలయ అధికారులు, సిబ్బందికి సహకరించాలని మధుసూదన్ కుమార్ కోరారు. ఎలాంటి తొక్కిసలాటకు తావులేకుండా క్రమపద్ధతిలో స్వామివారిని దర్శించుకోవాలని సూచించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వృద్ధుడికి తీవ్ర గాయాలు

**-ఎడమ చేయి, కాలు విరిగి తీవ్ర రక్తస్రావం..**

**-108లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

గండీడ్. జులై 24 అక్షర కలం :

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో 75 ఏళ్ల వృద్ధుడికి తీవ్ర గాయాలైన ఘటన గండీడ్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెన్నయ్యపల్లి తండాకు చెందిన హరిచందర్ (75) వ్యక్తిగత పని నిమిత్తం కుల్కచర్లకు వెళ్లాడు. పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో నంచర్ల గ్రామం వద్దకు చేరుకోగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో రోడ్డుపై కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో హరిచందర్ ఎడమ చేయి, ఎడమ కాలు విరిగినట్లు తెలిసింది. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న వృద్ధుడిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ జానమ్మ, పైలట్ అక్బర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన హరిచందర్‌కు అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందించి, పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన 108 సిబ్బంది ఎలాంటి ఆలస్యం చేయకుండా హరిచందర్‌ను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై స్థానికులు ఆరా తీస్తున్నారు. రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



# నీట్ పేపర్ లీకేజీ ఘటనపై నిరసన తెలిపిన తెలంగాణ జన సమితి :

**-విద్యార్థుల పోరాటానికి టీజేఎస్ సంఘీభావం..**

**-రేపు జంతర్‌మంతర్‌కు టి.జె.ఎస్ ప్రతినిధుల బృందం**

హైదరాబాద్ : జులై 24, ( అక్షర కలం న్యూస్ ):

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఎస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై క్రూరంగా లాఠీచార్జి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో, ప్రాణాలతో చెలగాటమాడుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను తక్షణమే రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. విద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ రేపు తెలంగాణ జన సమితి పార్టీ ప్రతినిధుల బృందం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతును ప్రకటించనుందని టీజేఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీఎల్ విశ్వేశ్వర రావు, యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీమ్ పాషా, విద్యార్థి జన సమితి రాష్ట్ర



అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్, టీజేఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్, బైరి రమేష్, నిజ్జన రమేష్ ముదిరాజ్, రాష్ట ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, మొగడంపల్లీ ఆశప్ప, పల్లె వినయ్ కుమార్, టీజేఏస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నర్సయ్య, రంగారెడ్డి జీల్లా అధ్యక్షులు ధారసత్యం, ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు, ఆకుల శ్రీనివాస్, మేడ్చేల్ జీల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పటాన్చెరువు ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి, దేశపాక శ్రీనివాస్, నగర కార్యదర్శి బట్టల రాంచందర్, మహ్మద్ ఇస్మాయిల్, ఘట్టోటి మధు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పద్మశాలి భవన్ ధర్మకర్త సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర కలం, చౌటుప్పల్

అఖిలభారత భక్త మార్కండేయ పద్మశాలి భవన్ భద్రాచలం ధర్మకర్త సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, బడుగు రవికుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి భవన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా తమ ఎన్నికకు సహకరించిన అఖిలభారత పద్మశాలి సంఘం భద్రాచలం అధ్యక్షులు ఘోష యాదగిరికి, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.అఖిలభారత పద్మశాలి,నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఆదాయ స్థిరీ కరణ





మందమర్రి, జూలై 24 అక్షర కలం:

రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం వలన ఆదాయాన్ని స్థిరీకరించుకోవచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, పంటల్లో చీడపీడల నివారణలో దాని పాత్ర, తక్కువ ఖర్చుతో పంటలు పండించి నేల ఆరోగ్యాన్ని కాపాడే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా బానోతు ప్రసాద్ మాట్లాడుతూ, ఏల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం, ఉష్ణోగ్రతలో వచ్చే మార్పులు, వాటి కారణంగా వ్యవసాయంపై కలిగే ప్రభావాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని, కంది, మినుము, పెసర, నువ్వులు, జొన్న వంటి పంటలు వేయడం వల్ల తక్కువ వర్షపాతం వలన కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చునని సూచించారు. అనంతరం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, గోదాం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి, ఏఈఓ రాజశేఖర్, కృషి సఖీలు వసంత, లిఖిత, రైతులు పాల్గొన్నారు.

## నీట్ అక్రమాలపై "నల్గొండ బంద్" సక్సెస్

**-గడియారం సెంటర్ వద్ద విద్యాసంఘాల మహా ధర్నా**

**-కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి**

**-ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ నాయకుల డిమాండ్**



ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

దేశంలో నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలను నిరసిస్తూ వివిధ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన నల్లగొండ నగర బంద్ అత్యంత విజయవంతమైంది. బంద్ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రధాన గడియారం సెంటర్లో విద్యార్థులతో కలిసి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్, ఇందూరి సాగర్, ముదిగొండ మురళి కృష్ణ, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. నీట్ పరీక్షలో జరిగిన గోల్‌మాల్ వల్ల దేశవ్యాప్తంగా 22 లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడిందని, తీవ్ర మనస్తాపానికి గురై ఇప్పటివరకు 22 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, సామాజికవేత్తలపై బీజేపీ ప్రభుత్వం విచక్షణారహితంగా దాడి చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతోందని మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీపై పార్లమెంటులో చర్చించాలని కోరితే ప్రధాని మోదీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యాసంఘాల నాయకులు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీకి పార్లమెంట్ సాక్షిగా ప్రధాని బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. "విద్యార్థుల ఉపాధ్యాయుల, యువకుల ఆగ్రహానికి గురైతే కేంద్ర ప్రభుత్వ పునాదులు కదలడం ఖాయంమని విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు విజృంభణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాను, జిల్లా కార్యదర్శి పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మరుపాక కిరణ్, నవదీప్, ఆదిల్, యశ్వంత్, యువరాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వా

# గడువులోగా 'యూనిఫామ్స్' ఇవ్వండి

-ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచండి
-కలెక్టర్ చంద్రశేఖర్
-సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్
-విద్యార్థుల యూనిఫామ్, ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు





ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గడువు లోగా రెండు జతల యూనిఫాం ను విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను టైలర్ ల సంఖ్య ను పెంచాలని డిఆర్డిఓ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ల ను ఆదేశించారు. యూనిఫార్మ్ కుట్టిన తర్వాత ప్రతిరోజు పోర్టల్ లో వివరాలు అప్డేట్ చేయాలని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్, ఎల్ నినో నేపత్యంలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాల అందుబాటు ,తదిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులందరికీ నిర్దేశించిన గడువులోగా రెండు జతల యూనిఫామ్స్ అందించేందుకు డీఈవో తో పాటు, డి ఆర్ డి ఓ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యార్థులకు యూనిఫార్మ్ కుట్టించిన తర్వాత ఆయా పాఠశాలల వద్ద ఆల్టరేషన్ చేసేందుకు అవసరమైన టైలర్ లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. యూనిఫామ్ కు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికను సక్రమంగా అందించాలని ఆదేశించారు. ఎల్ నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు పంటల మార్పిడి, ప్రత్యమ్నాయ పంటలు వేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ పంటల జాబితా పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. తక్షణమే ఏఈవోలు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని, వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తనాలను ప్రభుత్వం నుండి పొందేందుకు ఇండెంట్ సిద్ధం చేయాలని చెప్పారు. ప్రతి మండలంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాల ను అందుబాటులో ఉంచాలని, ఈ విషయాలన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. అయితే ఆయా మండలాలలో అన్ని వెరైటీలకు సంబంధించిన విత్తనాలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో దృష్ట్యా ప్రతిరోజు వాతావరణ పరిస్థితుల పై రైతులు,ప్రజలు, జిల్లా అధికారులు ప్రజలకు తెలిసే విధంగా సమాచారం అందించాలని సిపిఓ శ్రీనివాస్ నాయక్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులు ఒకసారి సర్పంచ్ లతో మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శంకరనాయక్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయాని కంటింజెంట్ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని, వరితో పాటు, 20 రకాల ఇతర పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్న విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ప్రతి విద్యార్థికి యూనిఫాం అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఇందుకుగాను టైలర్ల సంఖ్యను పెంచడంతోపాటు, యూనిఫామ్ నాణ్యతగా ఉండాలని, యూనిఫామ్ కుట్టడంలో ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యదర్శులు సవ్యసాచి ఘోష్, దాన కిషోర్, దివ్య దేవరాజన్ తదితరులు మాట్లాడారు. జల్లా నుండి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డీఈఓ సుశీందర్ రావు, తదితరులు హాజరయ్యారు.

# పంటల వైవిధ్యీకరణ చేపట్టాలి

-డాక్టర్ జివి. రమేష్

అక్షరకలం నల్గొండ



నల్గొండ మండలం రసూల్‌పురం గ్రామపంచాయతీలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ (పశు సంవర్ధక శాఖ) డా. జి.వి. రమేష్ ఆధ్వర్యంలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, భూగర్భ జలాల మట్టం తగ్గిపోవడంతో నీటి లభ్యత పరిమితంగా ఉంటుందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బోర్ల కింద వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో సాగయ్యే కంది, మినుములు, నువ్వులు, ఇతర ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వంటి పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని రైతులకు సూచించారు. అలాగే కురిసే స్వల్ప వర్షపు నీటిని వృథా కాకుండా ప్రతి రైతు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు మరియు నీటి నిల్వ కుంటలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులు రైతుల పొలాలను సందర్శించి బోరు బావులు, పత్తి పంటలను పరిశీలించి, నీటి సంరక్షణ, వర్షపు నీటి వినియోగం మరియు వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన శాస్త్రీయ వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తహసీల్దార్ పరశురాం, ఏపీఓ, గ్రామ సర్పంచ్ వెంకన్న, ఏఈఓలు,50 మంది రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

-మహిళల అండగా షీ టీం పోలీసులు.
-జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు

అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, (జులై 24)

ఉట్కూరు మండలం పెద్ద జట్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. విద్యార్థులకు మహిళల రక్షణ, పోలీసు చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కర చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా



షి టీమ్ నెంబర్. 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమా చారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని షి టీమ్ పోలీసులు బాలరాజు, చేనప్ప, జ్యోతి, కవిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలే లక్ష్యం

-ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలి
-పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి
-కోయిలకొండ పోలీస్‌స్టేషన్ తనిఖీలో ఎస్పీ డి.జానకి

కోయిలకొండ, జూలై 24. అక్షర కలం :

ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డి.జానకి అన్నారు. కోయిలకొండ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డుల నమోదు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు, మండలంలో శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించిన ఎస్పీ.. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

-ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా అనుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.

-మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. మహిళలు, బాలికలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలపై నిఘా పెంచాలని సూచించారు.

-రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన



చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.

ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఈ తనిఖీలో కోయిలకొండ ఎస్ఐతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 24:

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిటిషినర్ తో మర్యాదపూర్వకంగా, ఓర్పుతో వ్యవహరించి, చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ లో గల తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. సిఐ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సిఐ దేవయ్య పుష్పగుచ్ఛం అందించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం సిపి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించి, సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ, వాటి పనితీరును నిరంతరం



పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బంది విధి నిర్వహణను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా, నిజాయితీతో విచారించి, చట్టబద్ధంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తులపై అనవసరంగా బలప్రయోగం చేయరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మేరకే చట్టబద్ధమైన బలాన్ని వినియోగించాలని సూచించారు. నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో ప్రివెంటివ్ పాట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహించాలని, సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. ప్రతి సర్కిల్ లో సమస్యలు తలెత్తకముందే వాటిని గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల దర్యాప్తులో వస్తున్న



తాజా పరిణామాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించు కోవాలని ,ముఖ్యంగా ఎస్ఐ స్థాయి నుంచి పైస్థాయి అధికారులందరూ సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత (ఐటీ), ఆధునిక పోలీసింగ్‌లో వినియో గిస్తున్న సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో సాంకేతికత వినియోగం మరింత పెరుగుతుందని, పదోన్నతులతో బాధ్యతలు సైతం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి తమ సాంకేతిక నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రతి పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుల వివరాలను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పాక్షికంగా వ్యవహరించి, చట్టబద్ధంగా ప్రజలకు న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం వేళ... పాఠశాలలో మెహందీ వేడుకలు

వీణవంక, జూలై24 ( అక్షర కలం ) :

వీణవంక మండలం హిమ్మత్ నగర్ ఎంపీ యూపీఎస్ పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని 'మెహందీ సెలబ్రేషన్స్' కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని చేతులకు సహజసిద్ధమైన గోరింటాకు పెట్టుకున్నారు. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ... మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగంగా, ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో పాఠశాలలో ఈ మెహందీ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, ప్రియాంక, రాధమ్మలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda-508 001 (Telangana) Printed at Pittale Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda 508 001. (Telangana) Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955